GOLKONDA PATRIKA
Hyderabad . Dn.

సంపుట 9 ... సంచిక 249
పేజీలు 4 ... వెల 0.1.0
హైద్రాబాద్ ... శుక్రవారం
19 — 10 — 1956

తెలంగాణా జాతీయ దినపత్రిక

Estd 1 Reg925 H 45

గోలకొండ పత్రిక

100317

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

హైదరాబాదు
గ్రామ పంచాయితీల చట్టము
(1956 ఖానూన్)
(భారత అధ్యక్షుని అనుమతి పొందినది)
పేజీలు: 190 మూల్యము: 2-0 0
పోస్టు బాజీ ప్రత్యేకము.
ప్రకాశకులు:- కొండా శంకరయ్య
పుస్తకములవ్యాపారము: సికింద్రాబాద్, హైద్రాబాద్, వరంగల్
ప్రతిచోట పుస్తకముల దుకాణములలో దొరుకును.

19.10.56

'నేను గోపాలరెడ్డినే బలపర్చలేదు': శాంతాబాయిగారి వివరణ

రంగావర్గం బలం ఏడు మాత్రమేనని శ్రీ జి. శ్రీరాములుగారి ప్రకటన

శ్రీ సంజీవరెడ్డికే తెలంగాణ హరిజనుల ఓట్లు

ఆయననే బలపరుస్తూ కర్నూలు, అనంతపురం జిల్లాల శాసనసభ్యుల ప్రకటనలు కూడా

హైద్రాబాద్, అక్టోబర్ 18

ఆంధ్రప్రదేశ్ నాయకత్వానికి శ్రీ బి. గోపాలరెడ్డిని బలపరుస్తూ ఏడుగురు తెలంగాణా ఎం-ఎల్-ఏలు ఒక సంయుక్త ప్రకటన కావించినట్లు పత్రికల్లో చూడడం గాక అశనిపాత సదృశమైంది. గత మూడు రోజులుగా నేను నగరంలోనే లేనని యీ సందర్భంలో తెలియజపుతున్నాను. ఆ సంయుక్త ప్రకటనపై నేను సంతకం చేయనూలేదు, లేదా ఆ ప్రకటనకు అంగీకరించి ఉండనూలేదు. ఆ ప్రకటనాంశాలు నేనెరిగినవి కావు. కాబట్టి ఆ సంయుక్త ప్రకటనతో నాకేమీ సంబంధంలేదని విస్పష్టపరుస్తున్నాను."

శ్రీ జి. శ్రీరాములు
ఎం. ఎల్. ఏ. ప్రకటన

శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ శ్రీ జి. శ్రీరాములు ఎం-ఎల్-ఏ కేడొక పత్రికా ప్రకటన కావిస్తూ ఇలా తెలిపారు.

"21వ తేదీ సమీపిస్తున్న కొలదీ శ్రీసంజీవరెడ్డి విజయం నిశ్చయమేనని స్పష్టపడుతున్నది. కాను గోపాలరెడ్డిని బలపరచడం లేదని శ్రీ రంగారెడ్డిగారు చేసిన ప్రకటన యీ అంశాన్ని బలపరుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ సమస్యలకు తెలంగాణా పరిష్కార శక్తిగా ఇప్పటికైనా మనమున్నందుకూడా ఉండగలదు- తన గురువుగారైన ఆచార్యరంగాతో కొంతకాలం సమర్థించవలసివున్నదా!! ఎం. చెన్నారెడ్డిగారికిఒక అగ్రగణ్యుడు ఎం.ఎల్.ఏలను విడిచిపెట్టగా, మిగిలిన 43 మంది పూర్తిగా ఒక సిద్ధాంతానికి, ఒక ప్రగతి శీలదృక్పథానికి కట్టుబడిఉన్నారు. ప్రగతిశీలం శ్రీసంజీవరెడ్డిలోగమనించినారు కనుక వారంతా ఏకగ్రీవంగా శ్రీసంజీవరెడ్డికి బలపరచనిశ్చయించుకున్నారు. శ్రీసంజీవరెడ్డివ్యక్తిత్వం కాదుప్రధానం- పరిస్థితి ఇలాఉండగా అందరూ తమ పక్షమనే ఉన్నారని చెప్పుకోడం గోపాలరెడ్డిగారికి అయానికివిమాత్రం సహకరించదనుకోకడా పరిస్థితి తర్కాలోచనా శక్తి లేకపోవడాన్ని బట్టి బయటపడుతుంది."

దళితజాతిసంఘ కార్యకర్తల విజ్ఞప్తి

హైద్రాబాద్ రాష్ట్ర దళితజాతి సంఘ అధ్యక్షుడు శ్రీ డి. రాజయ్య, స్థానకుడు శ్రీ ఎం. లక్ష్మణ్యాగార్లు ఒక ప్రకటనలో యిలా తెలుపుతున్నారు:

"ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభాపార్టీనాయకుడుగా శ్రీ బి. గోపాలరెడ్డిని హరిజనులు బలపరుస్తున్నట్లుగా కొందరు ప్రచారం చేస్తున్నారు. కాని ఇది అసత్యమనిమేము స్పష్టపరుస్తున్నాము- హరిజన కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలలో అధికసంఖ్యాకులు యీవరకే శ్రీసంజీవరెడ్డిఅభ్యర్థిత్వాన్ని బలపరిచిఉన్నారు- పేదలు పెక్కుకలిడినవారు కనుక అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ నాయకుడు దృఢమైనవాడుగా ఉండాలనే కోరుకుంటారు. అందువల్ల సమస్తము తెలంగాణాసర్వతోముఖాభివృద్ధికి మార్గంచేయగలవ్యక్తి శ్రీసంజీవరెడ్డి అనడంలో అతిశయోక్తిలేదు- నాయకుని ఎన్నికనమీ పించండి- వ్యక్తిగత వ్యవహారాల కోలివదిలిపెట్టి ముక్కోటిఆంధ్రులకు మేలుకూర్చగలవ్యక్తి ఎవరన్న విషయమై ఆలోచించుకోవలసిందిగా పెద్దదారిలోఉన్న హరిజన ఎం-ఎల్-ఏల సందర్శనకోరుకున్నాము, వ్యక్తి ప్రమేయాలు లేకుండా జనసామాన్యం మేలు దృష్టిలో ఉంచుకొని ఆలోచించి అర్హుడు తగినవ్యక్తి శ్రీ సంజీవరెడ్డినని తోచక మానదు. కాగా 21 వ తేదీన కర్నూలులో జరిగే నాయక ఎన్నికలో శ్రీ సంజీవరెడ్డిని బలపరచ వలసిందిగా హరిజన శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాం"

శ్రీ సంజీవరెడ్డికి ప్రకాశంగారి బలం

ప్రజాపార్టీ వారుకూడా బలపరచాలని నిశ్చయించారట

కర్నూలు, అక్టో 18

శ్రీ నీలం సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ శ్రీ టంగుటూరిప్రకాశంపంతులుగారు నేడు ఒక ప్రకటనచేసినట్లు కాకా వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ప్రజాపార్టీ శాసనసభ్యులు కూడా సంజీవరెడ్డిగారినే బలపరుస్తూ నిర్ణయం తీసుకున్నట్లు కూడా వార్త అందింది.

నేడే అందరి ప్రయాణం

అనారోగ్యంవల్ల శ్రీ రంగారెడ్డిగారు కర్నూలు వెళ్లకపోవచ్చని స్థితి

కర్నూలులో 21వ తేదీన జరిగే ఆంధ్రప్రదేశ్ నాయకుని ఎన్నికనిమిత్తం తెలంగాణనుండి దాదాపు అందరు శాసనసభ్యులూ రేపేబయలుదేరి వెళ్తున్నారు. రేపు కర్నూలు చేరుతున్న మొత్తం 193 మంది ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎం-ఎల్-ఏలలో 50 మంది తెలంగాణానుండి ఎన్నికైనవారు.

ఉస్మానియా అసెంబ్లీలోకిక్ష పొందుతున్న హైద్రాబాద్రిపబ్లిక్ ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు మాత్రం రేపు కర్నూలు వెళ్ళడంలేదు. బహుశా అనారోగ్యస్థితివల్ల అయన నాయకుని ఎన్నికసమావేశంలో పాల్గొనక పోవచ్చు. ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు 21వ తేదీన కర్నూలు వెళ్తారు.

ఎన్నికను పర్యవేక్షించేందుకు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీమన్నారాయణ 20వ తేదీనకే హైద్రాబాద్ వచ్చి కర్నూలు వెళ్తారు.

త్రివేదీ, అల్లూరి కర్నూల్ ప్రయాణం

గత రెండు దినాలుగా నగరంలో ఉన్న ఆంధ్ర గవర్నర్ శ్రీ త్రివేదీ ఈ రాత్రి కర్నూలు వెళ్ళారు.

వారం రోజులనుండి హైద్రాబాద్లోఉండి ఆంధ్రప్రదేశ్ నాయకత్వ ఎన్నిక సందర్భంలో కృషిచేస్తున్న ఎ-పి-సి-సి అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు కూడా నేడు కర్నూలు వెళ్ళారు.

శ్రీ సంజీవరెడ్డినే బలపరుస్తున్నాం

కర్నూలు, అనంతపురం ఎం.ఎల్.ఏ. ల ప్రకటన

కర్నూలు, అక్టో 18. ఈనెల కర్నూలు జిల్లాకు చెందిన 12 మంది ఆంధ్రశాసనసభ్యులలో 7 మంది ఒక సంయుక్త ప్రకటనచేస్తూ తాము శ్రీ సంజీవరెడ్డిని బలపరుస్తున్నామనీ, తోటి శాసనసభ్యులుకూడా అయన

(ఎనిమిదవ కాలం చూడుడు)

గంటకొక ఘోరనేరం జరుగుతున్నదట

హైద్రాబాద్, అక్టోబర్ 19

ఒక పక్షాన బట్టి లెక్కలాస్తే హైద్రాబాద్రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట ప్రతి గంటకూ ఒక ఘోరనేరం జరుగుతూనే ఉన్నట్లు తెలుస్తున్నది. రోజుకు రెండు హత్యలు, ఒక దోపిడీ, ఒకదొంగతనం, 13 ఇండ్లు బ్రద్దలు చేయడాలు, 8 దొంగతనాలు జరుగుతూ వస్తున్నాయట.

1955 లెక్కల ప్రకారం తెలంగాణాలో 4711, మరాట్వాడాలో 2591, కర్నాటకలో 1734 పెద్ద నేరాలు జరిగాయి. అంటే జిల్లాకు 531 నేరాలన్నమాట- గుల్బర్గా ఇండులో అగ్రగామి, 104 హత్యలు, 40 దోపిడీలు జరిగాయి.

ఇంత జరిగినా యిదివన్నీ వెనుకటి సంవత్సరాలకన్న తక్కువే నట లెక్కలు ఇవి: పెద్దనేరాలు 1951 లో 9345, 1952, లో 5955, 1953 లో 5583, 1954 లో 9122. (ఎ-ఎన్-ఎన్-)

వై.ఎం.సి.ఏ వద్ద రాజా బహద్దర్ విగ్రహప్రతిష్ఠ

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అంగీకారం

హైద్రాబాద్, అక్టో 18

నారాయణగూడాలోని వై.ఎం.సి.ఏ వద్దగల చౌరాస్తా ట్రాఫిక్ ఐలాండ్లో రాజా బహద్దర్ కె. శ్రీ. వెంకట్రామారెడ్డిగారి విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి హైద్రాబాద్ కార్పొరేషన్ నేడు అంగీకరించింది.

కింగ్కోఠీ రోడ్డు, పర్వతాపూర్ రోడ్ కలిసిన జంక్షన్నుండి వెంకట్రామారెడ్డి మహిళా కళాశాల మీదుగా బర్కత్పురా చౌరాస్తాకు చేరే రోడ్డుకు వెంకట్రామారెడ్డి వీధి అని పేరు పెట్టడానికికూడా అంగీకరించబడింది.

మాజీ మేయర్ మహబూబ్ఖాన్ అహమద్ ఖాన్ విగ్రహం అవిష్కరించాలని కూడా నేడు కార్పొరేషన్ నిర్ణయించింది, నాంపల్లిలో కూలిపోయిన మార్కెట్ స్థానే కొత్త మార్కెటు నిర్మాణాన్ని నేడు కార్పొరేషన్ వర్క్స్ కమిటీకి నివేదించింది.

ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవ సందర్భంగా నగరమంతా భవనాలను విద్యుద్దీపాలతో అలంకరించడానికి నిండుసభ్యత్వం ఇవ్వడానికి కార్పొరేషన్ నేడు మూడువేల రూపాయలు కేటాయించింది.

నవంబరులో ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాలకై వస్తున్న శ్రీ బి. కృష్ణమీనన్కు పౌరసన్మానం జరపాలని కూడా నిశ్చయించబడింది.

ప్రకాశగిర్జీ రోడ్డుకు ఇండియన్ పైగల సిమెంటు స్లాబ్ క్రుంగిన సంఘటనను నేడు కార్పొరేషన్ సమావేశంలో ప్రస్తావించి కార్యదర్శి శ్రీస్ట్రింజండ్ రోడ్ మరమ్మతు మరోసారిలో పూర్తిగావలదని దీని దృష్ట్యా నగరంలోని ప్రధాన మార్గాలన్నీ సర్వేచేయించబడుతున్నాయనీ అన్నారు.

కార్మికుల ఉరేగింపు

ఈ నెల 18 రఘునాథ బాగ్నుండి ఉరేగింపుగా వెళ్ళినుండి సమ్మెదార్లు కార్పొరేషన్ వద్దకు వెళ్లగా వారిని పోలీసులు 50 గజాల దూరాన ఆపివేశారు. కార్మికుల పక్షాన శ్రీ టి- గోవిందసింగ్తో డిప్యూటీ మేయర్ డా॥ అక్బర్ అహ్మద్ మాట్లాడారు- కార్మికుల సమ్మెను గురించి కార్పొరేషన్ కార్యదర్శి వివరిస్తూ కనీస వేతనాల కమిటీ నిఘారసుల అమలువిషయం ప్రభుత్వ నిర్ణయం వెలువడిన తర్వాతగాని నిర్ణయించ వీలులేదనీ ఇక జీతాలు బి-టి-లో యిచ్చేవిషయం ప్రభుత్వం తేల్చవలసి ఉంటుందనీ, మరి జీతాలను హెచ్చించడమనేది జరుగదనీ తెలియజరిచారు.

జీవిసున్నందుకు నిదర్శనాలే సమస్యలు

ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

షిల్లాంగ్, అక్టో 18

"సమస్యలకు జడియరాదు. వాటిని జయించాలి. అనలు మనం జీవిస్తున్నామనడానికి నిదర్శనంగను న్నవి. వచ్చిన బాధికే సమస్యలబాధ ఉండదు" అని ప్రధాని నెహ్రూ యిక్కడ ఒక బహిరంగసభలో అన్నారు.

ఇండియా చాకట్టుగా కూలబడి నప్పుడు సమస్యలే ఉండవు. అది పురోగమిస్తున్నది కాబట్టే కొత్త సమస్యలంటూ ఎదురవుతున్నాయని అయన పేర్కొన్నారు.

అందువల్ల అస్సాంను సమస్యా రాష్ట్రం అనడం న్యాయంకాదని అయన తెలిపారు.

సికింద్రాబాద్లోని వివిధ గ్రంథాలయాల ప్రతినిధుల సమావేశం

21 వ తేదీ ఉదయం 10 గంటలకు 118, మహాత్మా గాంధీ రోడ్లో గల హైదరాబాద్ గ్రంథాలయ సంఘ సికింద్రాబాద్శాఖ కార్యాలయంలో జరుగును-

కేరళ గవర్నర్గా డా॥ బూర్గుల రామకృష్ణరావుగారి నియామకం

నవ బొంబాయి మంత్రిగా శ్రీ బిందూ?

హైదరాబాద్, అక్టో 18

నవ బొంబాయి ముఖ్యమంత్రిగా ఎన్నికైన శ్రీ వై బి చ్యవన్ తన మంత్రివర్గంలోకి మరాట్వాడానుండి శ్రీ డి. జి. బి. మోను తీసుకోగలరని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

బహుశ్చిత బెంగాల్ గవర్నరుగా నియమింపబడిన కుమారి పద్మజా నాయుడు 20వ తేదీనవిమానంలో న్యూఢిల్లీ వెళ్ళుతున్నారు.

'డాన్' పత్రికపై ప్రీసెన్సార్షిప్

'నయీరోష్నీ' పైకూడా

కరాచీ, అక్టోబర్ 18

పాకీ ఆరేబియారాజ్య ధారప్రధానిపదవిని అధ్యాసించిమట్లాడినందుకు గాను తీవ్రంగా పాకీఅరేబియాపై విద్వేష ప్రచారానికిపూనుకున్న 'డాన్' అను ఇంగ్లీషుపత్రికపైన, 'నయీరోష్నీ' అను ఉర్దూ పత్రికపైనా కరాచీ చీఫ్ కమిషనర్ పాకిస్థాన్ భద్రతాచట్టంప్రకారం ఈఉదయంనుండి ప్రీసెన్సార్ నిబంధనలు విధించాడు

పశ్చిమబెంగాల్కు కుమారి పద్మజానాయుడు

ఆంధ్రప్రదేశ్కు శ్రీ త్రివేదీయే గవర్నర్

న్యూఢిల్లీ, అక్టో 18

హైద్రాబాద్ ముఖ్యమంత్రి డా॥ బి. రామకృష్ణరావుగారు కేరళ రాష్ట్రానికి గవర్నర్గా నియమింపబడినారు.

అలాగే కుమారి పద్మజానాయుడు పశ్చిమబెంగాల్ గవర్నర్గా నియమింపబడింది. నేడు కొత్తరాష్ట్రాలకు గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి కావించిన ఉత్తర్వులలో యీ దిగువ వివరాలున్నాయి:

ప్రస్తుతం ముద్రాసుగవర్నరుగా ఉన్న శ్రీ ప్రకాశా నవంబరునుండి బొంబాయిరాష్ట్ర గవర్నరుగాపదవి స్వీకరిస్తారు-

కేరళకు గవర్నరుగా డా॥ బి. రామకృష్ణరావుగారు నియమింపబడ్డారు- వీరు పదవిస్వీకరించేవరకూ శ్రీపెండ్యాల నర్సయ్యరాజుగారు గవర్నరు విధులు నెరవేర్చగలరు.

ఆంధ్ర ప్రదేశ్ గవర్నరుగా శ్రీ బి. ఎం. త్రివేదీయే ఉండగలరు.

శ్రీ ప్రకాశా పదవిస్వీకరించేవరకూ బొంబాయి గవర్నర్ విధులను శ్రీ ఎం.సి.చాగ్లా నిర్వహిస్తారు-

మధ్యప్రదేశ్ గవర్నరుగా డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారే ఉంటారు.

పైనూను రాష్ట్రానికి గవర్నరుగా ప్రస్తుత రాజప్రముఖ్ మహారాజా శ్రీ అయచామరాజ ఒడయర్ బహద్దర్ నియమింపబడ్డారు.

కర్నాటక్ గవర్నరుగా డా॥ చంద్రేశ్వర్ ప్రసాద్ నారాయణ సింగ్, రాజస్థాన్ గవర్నరుగాగుర్ముఖ్ నిహాల్ సింగ్లు నియుక్తులయ్యారు.

కాశీర్ అసెంబ్లీ వాయిదా

రాజ్యాంగసభగా మళ్ళీ అక్టోబర్ 22 నుండి సమావేశం

శ్రీనగర్, అక్టో 18

కాశ్మీర్ శాసనసభా సమావేశం నేడు ముగిసింది. తిరిగి అది రాజ్యాంగ సభగా అక్టోబర్ 22 నుండి సమావేశమై ముసాయిదారాజ్యాంగాన్ని పరిశీలిస్తుంది. రాజ్యాంగం సిద్ధపరచిన తర్వాత అది మళ్ళీ శాసనసభ స్థాయిలో సమావేశం కావచ్చు.

కాందిశీకుల ఆస్తి కస్టోడియన్ కార్యాలయం ఎ.పి-గార్డు వద్దగల సర్దార్ పటేల్కు మార్చబడినది.

ప్రాంతీయభాషలను అణచకుండా హిందీ అభివృద్ధి చెందాలి

హోం వ్యవహారాల మంత్రి శ్రీ బి.ఎన్. దాతార్ ప్రసంగం

జయపూర్, అక్టో 18

కేంద్ర హోంవ్యవహారాలమంత్రి శ్రీ బి.ఎన్- దాతార్ భారతదేశం పరిపూర్ణస్వాతంత్ర్యతంలో విజయాన్ని సాధించాలంటే ప్రాంతీయ భాషల అభివృద్ధికి సమానమైన విధంగా ఒకే భాష రూపొందించబడాలన్నారు.

విదేశ అఖిలభారత రాష్ట్రభాషా పరిషత్సమావేశము ప్రారంభోత్సవం చేస్తూ భారతదేశములోని హిందీ, హిందీయేతర ప్రాంతాల పరిజ్ఞాన సమన్వయతతో హిందీ అధికారభాషగా అభివృద్ధిచెందాలని ఆయనన్నారు.

హిందీ అధికార భాష కావడానికి రాజ్యాంగంలో నిర్దేశించబడిన 15 సంవత్సరాలలో అరేండ్లు గడచిపోయినదనీ వచ్చే 9 యిండ్లలో ఏమి చేయాలనదే నిర్ణయించుకోవాలనీ అన్నారు.

హిందీని హిందీయేతర ప్రాంతాలలో వ్యాపింపజేయడానికి తగుచర్యలను గైకొనాలని కూడ శ్రీ దాతార్ పేర్కొన్నారు.

అయితే ప్రాంతీయ భాషలన్ని నిర్లక్ష్యం చేయరాదు. ఇంగ్లీషు స్థానాన్నే హిందీ ఆక్రమించాలి.

హిందీభాష ప్రపంచ భాషలలో చైనా, ఇంగ్లీషుభాషలు తరువాతిస్థానమును ఆక్రమించింది. ఇండియాలో 5 కోట్లమంది హిందీ మాట్లాడుతారు. మరో ఆరుకోట్లమందికి అది అర్థమవుతుంది.

ఈవిషయమై కేంద్ర, రాష్ట్ర పరిభుత్వాలు యింతవరకు గైకొన్న చర్యల్ని శ్రీ దాతార్ వివరించారు.

ప్రజాభాష భారత రిపబ్లిక్లో ఇంకనూ ప్రాముఖ్యాన్ని మాంచెన్నకూ పొందలేదు.

సేఠ్ గోవిందదాస్ ఎం.పి. తన అధ్యక్షోపన్యాసంలో భాషాసమస్యపై యిటీవల ఢిల్లీలో జరిగిన విద్యామంత్రుల సమావేశం గైకొన్న నిర్ణయాన్ని విమర్శించారు.

నాగార్జునసాగర్ వద్ద కృష్ణలోబోటు ప్రమాదం

డ్రైవర్తో సహా ఎనమిదిమంది మృతి

హైద్రాబాద్, అక్టో 18

నిన్న ఉదయం తదకొండుగంటలకు నాగార్జునసాగర్ ఆనకట్టవద్ద కృష్ణానదిలో ఒకమోటార్ బోటుమునిగిపోవుటవల్ల డ్రైవర్తోసహా అందుగల ఎనమందునుకు ప్రయాణీకులు మరణించారు.

వీరిమృతదేహాల తీయటకై జరిగిన ప్రయత్నం నేటిఉదయం 8 గంటలవరకు ఏమీ ఫలింపలేదు. ఒక్కశవంకూడా దొరకలేదు. ప్రమాదానికి గురి అగ్రగామి అధికంగా ఉండుటవల్ల వీరిదేహాలు చాలాదూరంవరకు కొట్టుకొనిపోయి ఉండవచ్చునని భావింపబడుతున్నది.

నాగార్జునసాగర్ ఇంజనీరు కార్యాలయ ఉద్యోగులు ఎనమిదిమందిని తమబోటు తీసుకొనివెళ్ళుచు దెసు. ఇందులో ఒక పైపిస్టు క్లర్కులు ఫ్యూజులు కలరు ఆంధ్రప్రదేశ్ డిప్లొమా పట్టభద్రుడు కూడ వస్తుండగా నడిమధ్యలో బోటు ఎక్కువలవలవు మరియు ప్రవాహవేగంవల్ల మునిగిపోయినది. ఈవిషాద వార్త అందగానే నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు జాఫర్ అలీ ఇతరఉద్యోగులు ప్రమాదస్థానానికివెళ్ళి ప్రమాదానికి గురి అయిన వారిదేహాల వెలికితీయడానికి కృషి సాగించారు. కాని వీరి ప్రయత్నం ఏమీ ఫలింపలేదు.

నాగార్జునసాగర్ బోర్డుఅధికారులు ఈ ప్రమాద కారణాల వివరిస్తున్నారు.

యువ రచయిత 'మంజుశ్రీ'

అక్టోబర్ 21 సాయంత్రం 6-30 గంటలకు గోలిగూడా కాంఫరెన్స్ హాలులో సాహిత్యపరిషత్తు ఆధ్వర్యాన జరిగే సభలో కథారచనను గురించి ఉపన్యసిస్తారు.

(మూడవకాలంతరువాయి)

అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందని విజ్ఞప్తి చేస్తున్నామనీ అన్నారు. ఈసంయుక్త ప్రకటనపై సంతకాలు చేసినవారు: శ్రీయుతులు డి సంజీవయ్య (మంత్రి), పిడతల రంగారెడ్డి (చీఫ్విప్), జి. అయ్యపరెడ్డి, పి. తిమ్మారెడ్డి (మాజీమంత్రి), కె.విజయభాస్కరరెడ్డి, హెచ్. రామలింగారెడ్డి, పి తిమ్మయ్యచెట్టిగారలు.

వీరిలోరామలింగారెడ్డి, తిమ్మయ్యచెట్టిగారలు ఇదివరకు శ్రీ గోపాలరెడ్డిని బలపరచిఉన్నారు.

తర్వాత అనంతపురం జిల్లాలోని 14 మంది శాసనసభ్యులకు 10 మంది ఒకసంయుక్తప్రకటనలో శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్నే నేడు బలపరిచారు. వారు: శ్రీయుతులు కల్లూరి సుబ్బారావు (డిప్యూటీ స్పీకర్), టి, రామచంద్రారెడ్డి, చిదంబరరెడ్డి, ఎన్ సి. శేషాద్రి, ఎం. రాజారావు, ఎన్- నారాయణప్ప, పి వెంకటరమణప్ప, పి. అంథోని రెడ్డి, కె. సంతప్ప, శ్రీమతి బి.లక్ష్మీదేవిగారు, శ్రీ టి- అయ్యపురెడ్డి కూడా సంజీవరెడ్డిగారిని బలపరచేనూచవలసిన

ప్రజాపార్టీ శాసనసభ్యులు శ్రీ సంజీవరెడ్డిని బలపరుస్తూనే నిర్ణయము తీసుకోగలరని అనుకుంటున్నాము.

న్యూయార్క్ పత్రి
న్యూయార్క్
ప్రారంభం
ముగింపు

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ
ప్రత్యేక సంచిక

'ఆంధ్ర ప్రదేశ్' త్రివర్ణపటంలో, హైద్రాబాద్నగర సుందర దృశ్యాల చిత్రాలతో, తెలంగాణ ఆంధ్ర ప్రాంతాల్లోసాగిన ఆంధ్రోద్యమాలు, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చరిత్ర, హిందీ సంస్కృతాంధ్ర సాహిత్యాలు, విద్యావైద్య జల సంపత్తులు, లలితకళలు అనేక ఇతర విషయాలకు సంబంధించిన దాదాపు 50 మంది ప్రముఖుల రచనలు, కవితలతో గోలకొండ పత్రిక ఆంధ్ర ప్రదేశావతరణోత్సవ ప్రత్యేక సంచిక తయారవుతున్నది. ఏజంట్లు, పాఠకులు, మీ మీ కాపీలను రిజర్వుచేసుకొన గోరుతున్నాము.

మేనేజర్, గోలకొండ పత్రిక

సూయజ్ సమస్యకు కొత్త పరిష్కారం

సింహళ ప్రధాని సూచన

కొలంబో, అక్టో 18

సింహళ ప్రధాని శ్రీ భండారు నాయకే సూయజ్ కాలువ సమస్యపై రాయబారాల్ని కొనసాగించడానికి విశ్వరాజ్య సమితి ఆధ్వర్యంలో 10 దేశాల ప్రతినిధులతో ఒక సంస్థను నెలకొల్పాలని సూచించారు- శ్రీ భండారు నాయకే పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆదేశాలలో పశ్చిమ రాజ్యాలు, రష్యా, ఈజిప్టు ఇండోనీషియా తరఫున ఇండియా, సింహళం ఉండాలని ఆయన సూచించారు.

సికింద్రాబాద్‌లో రిక్షాలకు అనుమతి

నవంబర్ 1 నుండి ఇవ్వాలని ఆధ్యర్థన

హైదరాబాద్, అక్టో 18

ఆంధ్రరాష్ట్రదేశ్ అవతరణ శుభ సమయంలో పేదప్రజలపట్ల దయా సూచకంగా సికింద్రాబాద్‌లో నవంబర్ మొదటి తేదీనుండి రిక్షాలను నడుపుకొనుటకు అనుమతించాలని రిక్షాడ్రైయివర్ల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ. వెంకటస్వామి సికింద్రాబాద్ మేయర్ మరియు కార్పొరేటర్లకు విజ్ఞప్తి చేశారు.

రిబేటు గడువు పొడిగింపు

వస్త్రంపై ఎక్సయిజు సుంకం

న్యూఢిల్లీ, అక్టో 17

1957 మార్చి మాసాంతంవరకూ ఉత్పత్తి చేయబడిన వస్త్రంపై ఎక్సైజు సుంకంపై రిబేటునువిస్తరించేందుకానికి భారతప్రభుత్వం నిర్ణయించింది.

19.6 జనవరిలోపల అస్తువరకూ గల 8 మాసాలలో పెక్సటైల్ మిల్లు ఉత్పత్తిచేసిన వస్త్రంపై గతానికి అనుసరించినట్లు రిబేటును ఇవ్వాలని నిర్ణయించబడింది. అది 1957 డిశంబర్ మాసాంతంవరకు ఉత్పత్తి చేయబడిన వస్త్రానికే యివ్వబడుతుందని ప్రకటించబడింది. అదివ్వడం పొడిగించబడింది.

బ్రిటన్‌లో లి అణుశక్తిస్టేషన్

రాణి ఎలిజబెత్‌చే ప్రారంభోత్సవం

లండన్, అక్టో 18

బ్రిటన్‌యొక్క తొలి అణుశక్తి స్టేషనుకు కంబర్లాండ్‌లోని కాల్డర్ హాలువద్ద రాణి ఎలిజబెత్ నేడు ప్రారంభోత్సవం చేసింది.

ఈ ప్రారంభోత్సవం అయినతరువాత అణుశక్తితో కరెంటు చేయబడిన పంటకాలతో కాల్డర్ హాలులో జరిగిన విందులో రాణి పాల్గొన్నది.

ఉచిత బహుమానం!



నం 501 తలనూనె ఉపయోగించు వారికిట్టు విరివిగా పొడుగుగా అందముగా తుమ్మెదవలె యుండును.

ఒక్క సీసా రు. 2-8-0; 3 సీసాలు రు. 6-8-0 ఒక్క బాటిలు కొంటే 15 నం॥ గ్యారంటీ. రిస్టువాచి, ఒక కొత్త బంగారు పుంగరం బహుమానం, 3 సీసాలు ఒక్కసారి కొంటే నాల్గు రిస్టువాచీలు, 4 పుంగరాలు బహుమానం. ఇందులో ఏది నచ్చకున్నా ధర వాపసు.

Saniyasi Ayurvedic Pharmacy.
(GPII) P. B. 1397. Delhi.

కాబోదార్లు తమ అడ్రెస్ ఇంగ్లీషులో వ్రాయాలి!

BROADWAY COMPANY FOR జోన్ కెమిస్ట్ & TAILORS బొంబాయి HYDERGUDA ROAD

దుర్ముఖి నం॥ ఆశ్వయుజ శు॥ ౧౫ రా. 10-54 రేవ. సా. 5-21 ఉ. శే. వ. 6-40 వరకు. కార్తికస్నానారంభః పౌర్ణమీస్థితిః అన్వాధానం.

సజీవమగు వేదం

ఎనిమిదవ యేట వేద సారమంతా శంకరాచార్యునికి తెలిసెనట. ఎనిమిది యేండ్లెందుకు? నీవు జన్మసిద్ధముగనే సజీవమగు వేదమవు. వేదపరంపర యంతయు నీతో ఏకరూపమైనది.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 అక్టోబర్ 19

శుక్రవారము

ప్రకృతి ఆగ్రహము

మన దేశమున ప్రతి సంవత్సరము నదుల వరదల వలన జననష్టము మరియు పంటల నష్టము జరుగుట ఒక పరిపాటి యగుచున్నది. ప్రకృతియొక్క ఆగ్రహమునకు యీ నదుల యొక్క వరదలు నిదర్శనమేమో! దేశమును సుభిక్షము, సస్యశ్యామలము చేయవలసిన నదీమతల్లులు కరువుకు, కాటకమునకు కారణభూతమై ప్రజలను కష్టనష్టాలకు గురిచేయుట హృదయ విదారకమైన సంగతి. ఉత్తర భారతమున ముఖ్యంగా మైదానములందు యీ నదుల వరదలను అరికట్టు నిర్మాణ కార్యక్రమములకుగూడ అవకాశము లేకపోవుట మరీ కష్టము కలిగించుసంగతి.

నిన్నటి వార్తల ప్రకారము గంగానది ఉప్పొంగు చున్నదనియు కాన్పూర్ మరియు పరిసర జిల్లాలలోని కొన్ని ప్రాంతాలకు వరదల ప్రమాదము సంభవించినదనియు తెలిసినది. కాన్పూరు జిల్లాలో ముప్పది చదరపుమైళ్ళ వైశాల్యముకల ప్రాంతమున సుమారు నలుబది పల్లెటూళ్ళకు యీ వరదలవలన ప్రమాదము సంభవించినదనియు, ఇక్కడినుండి ప్రజలను నిరపాయ ప్రాంతమునకు తరలించుటకు కొన్ని నౌకలుపనిచేయుచున్నవనియు తెలియుచున్నది. పరిసరమున నున్న జిల్లాలలోకూడ యిట్టి పరిస్థితియే కలదని తెలియుచున్నది. ఈ వారము యమునా నదికూడ ఉప్పొంగి, ఢిల్లీ ప్రజలకు కలవరము కలుగజేసినది. ఢిల్లీనుండి సుమారు లక్షమంది జనులు వెళ్ళిపోవుట జరిగినది. ఇప్పుడిప్పుడే యమున కొంత శాంతించినదనువార్తలు వచ్చుచుండగా, గంగానది విజృంభణ ప్రారంభమైనది. యమునానది వరదల ప్రమాదముకూడ పూర్తిగా తొలగిపోలేదని తెలియుచున్నది. మొత్తము మీద ప్రతి సంవత్సరము సంక్షోభము కలుగజేయుచున్న యీ నదుల ఆగడమును అరికట్ట వలసిన మార్గములను అన్వేషింపవలసియున్నది.

ఉత్తరభారతమునందేకాక ఇతర రాష్ట్రాలలోకూడ యీ వరదలప్రమాదము ప్రతి సంవత్సరము సంభవించుచు యిది సమస్త భారతదేశానికి సంబంధించిన ఆపదగానున్నది. పశ్చిమ బెంగాల్‌లో లక్షల మంది యీ వరదల యొక్క ఉపద్రవమునకు గురియై గృహవసతులను పోగొట్టుకొనుట జరిగినది. కావేరికూడ యీసారి కల్లోలం కలుగజేయు హెచ్చరిక నిచ్చినది. కృష్ణా, గోదావరీ నదులు తెలుగు దేశమునందు గడచిన సంవత్సరాలలోచేసిన సంక్షోభం మన అందరికి తెలిసినదే. ఇందుకు లోడుగా యీ సంవత్సరము ఢిల్లీ పట్టణానికి భూకంపము యొక్క అలజడికూడ కొంచెము తీవ్రముగనే కలిగినది.

ఈ సందర్భమున ప్రభుత్వము వరదలువచ్చిన ప్రాంతాలలో ప్రజలకు తత్క్షణమే సహాయము చేయుటకు అవసరమైన చర్యలను తీసికొనినది. అయితే ప్రతి సంవత్సరము ప్రజలకు, ప్రభుత్వానికి ఇదొక అనివార్యమైన కార్యక్రమముగాపరిణమించి శక్తిని, కాలమును హరించుట జరుగుచున్నది. వరదలు ఆగిపోయిన తరువాత ప్రజలకు పునరావాసాది సహాయము చేయవలసిన కార్యక్రమాలుకూడ ప్రతి సంవత్సరము అనివార్యములైన బాధ్యతలుగా నున్నవి.

మన దేశములో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణమువలన యీ నదులయొక్క కల్లోలము కొంత అణగిపోవు అవకాశము కలదు. అయితే అన్ని నదులమీద ప్రాజెక్టులను నిర్మించు కార్యక్రమము యేకశాలమున ప్రారంభించుట మన శక్తిసామర్థ్యాలకు అతీతమైన కార్యము. అందుకు తగిన ఆర్థిక సంపదకూడ మనకులేదు. అందువలన యీ పనులు కొన్ని తరువాత యింకొక కొన్ని దశాబ్దముల మీద జరుగవలసిన పనులు. మైదాన ప్రాంతములలో ప్రాజెక్టులనిర్మాణము సాధ్యంకాదని నిపుణులు అభిప్రాయ పడుచున్నారు. అందుచేత అటువంటి ప్రాంతములలో ప్రాజెక్టులను నిర్మించి నదులను అరికట్టలేక పోవచ్చును. ఈ విధమైన చిక్కులుకూడ కలవు. ఈ వరదల ప్రమాదమునకు గురియైన ప్రజలకు దేశమంతయును సానుభూతిని తెలుపుకొనుచున్నది. ప్రభుత్వము వారికి తగిన సహాయము చేయుచున్నది. దీనికి లోడుగా ప్రజలుకూడ ఆ ప్రాంతాల వారికి తమ చేతనైన సహాయముచేసి ఆపదలోనున్న సోదరులను ఆదుకొనుటఅవసరము.

సాంఘిక సేవ ఆవశ్యకత

అట్లీ వివరణ

ముద్రాస్, అక్టో 18

ప్రభుత్వం ఏమైనా మంచి పనిని తలపెడితే దానికి వాలంటరీ కృషి తోడ్పడాలని బ్రిటిష్ మాజీప్రధాని అట్లీ నడిక్కడ అన్నారు.

తన కొనంగబడిన సన్మాన పత్రానికి సమాధానంయిస్తూ అట్లీ భారతదేశంలో సాంఘిక సేవ అవసరం చాల ఉందన్నారు.

పశ్చిమ ఆఫ్రికా ప్రస్తుత స్థితిగతులు

శ్రీ రాజా రామేశ్వరరావుగారి వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 18

సుమారుగా నాలుగు రెట్లు బ్రిటాల్యాంగల ఆఫ్రికా ఖండంలో నేడు క్రొత్త జీవనం ప్రవేశించినదనిప్రజలు స్వాతంత్ర్య పిపాసువులయినారని పశ్చిమ ఆఫ్రికాలోని భారత హైకమీషనర్ రాజా రామేశ్వరరావు నేడు పేర్కొన్నారు. పశ్చిమ ఆఫ్రికా ప్రజలు ఎక్కువ జాగరితులయినారని, భారతదేశపు ప్రభావం ఇక్కడ అధికమని పశ్చిమ ఆఫ్రికనులు త్వరలో స్వతంత్రులనిపించుకొనడానికి ఎక్కువ కాలం పట్టబోదని వీరన్నారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇకనమిక్స్‌లో వీరు పశ్చిమ ఆఫ్రికా ప్రస్తుత పరిస్థితుల గూర్చి ప్రసంగించారు. శ్రీమతి రామేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించినది-

రాజా రామేశ్వరరావు తమ ప్రసంగంలో ఇలా తెలిపారు.

"పశ్చిమ ఆఫ్రికావాసులు తమ తుది విముక్తికై భారతదేశం వైపు చూస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికా సమాజ సంపదలు విశేషంగా గల ప్రశాంతమైనసమస్యాత్మకమైనరాజకీయంగా రాజకీయంగా ఈ ప్రాంతంపై అధికారాన్ని కలిగి వీడిస్తున్నారు. పశ్చిమ జీవన విధానం వివిధంగా కూడా ఇక్కడ నూతన వ్యవస్థా నిర్మాణానికి దోహదకారి కావడం లేదు-ఇక్కడ క్రైస్తవ మతప్రభావం అధికంగా కలదు- నాగరికత మరియు మతం ఇక్కడ పెనవేసుకొని ఉన్నాయి-

పశ్చిమ ఆఫ్రికాలో జనాభా క్రిక్కిరిసి ఉన్న ప్రాంతాలు, గోల్డ్ కోస్టు మరియు నైజీరియా- మొత్తం ఆఫ్రికా జనాభా 120 మిలియన్‌లయితే ఒక్క పశ్చిమ ఆఫ్రికా జనాభా 30 మిలియన్‌లు ఉన్నది- సహజంగా ఈ ప్రాంతంలో ఏమైనా జరిగితే మొత్తం ఆఫ్రికాపై దాని ప్రభావం అధికంగా ఉండగలదు. ఒకప్పుడు పశ్చిమ ఆఫ్రికా శ్వేతజాతీయుల శ్మశానవాటికగా చెప్పబడేది- అక్కడ యూరోపియన్‌లు స్థిరపడటానికి భయపడేవారు- 1901 నుండే వీరు పశ్చిమ ఆఫ్రికాకు వలస రావడం ప్రారంభించారు-

నేడు ఇక్కడ రాజకీయ చైతన్యం అధికంగా కాన్పిస్తున్నది- ఇందుకు కారణం విద్యాభివృద్ధి మరియు ద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత కలిగిన పరిణామాలు- నైజీరియా మరియు గోల్డుకోస్టు ప్రపంచపు మొత్తం ఉత్పత్తిలో తొంబది శాతము కోకోను ఉత్పత్తి చేస్తున్నాయి- ఇక్కడి ప్రజల అభివృద్ధికి ఎక్కువఅవకాశాలుఇవ్వబడుటలేదు ఉత్తర ఆఫ్రికాలో అధిక సంఖ్యాకులు ముస్లింలు కాని వీరు విద్యావిషయకంగా వెనుకబడినవారు- 1951 నుండే పశ్చిమ ఆఫ్రికాలో యూనివర్సిటీ విద్య ప్రవేశపెట్టబడినది- అదేనుండి బయలుదేరిన కాస్మోపాలిటన్ ఇక్కడి ప్రధాన కాదు, గోల్డుకోస్టులో కాలుగు స్థానిక కాదు కలవు- ఇంగ్లీషు అధికార భాష, మొత్తం పశ్చిమ ఆఫ్రికాలో ఒక్క ఆఫ్రికన్ ఇంజనీరుకూడా లేడు- అనేక విద్యార్థులు గోల్డుకోస్టును ఉన్నత విద్యకై యూరోపుకు పంపబడినారు- ఇక్కడి ప్రధాన వృత్తివ్యవసాయము అయినా సక్రమంగా అభివృద్ధి పరచబడలేదు భారతదేశంకన్నా ఇక్కడ స్త్రీ విద్య అభివృద్ధిలో కలదు-

రిటైరు కావాలని నిజాం వాంఛ

నెహ్రూ, ప్రసాద్, పంతులకు లేఖలు

హైదరాబాద్, అక్టో 18

హైదరాబాద్ రాజప్రముఖ్ నిజాం నవంబర్ 1 తరువాత ఎట్టి పదవినీ స్వీకరించనని తెలియజేసినట్లు తెలుస్తున్నది-

నిజాం రాష్ట్రపతి, ప్రధాని, హోం మంత్రులకు వ్రాసినలేఖలలో తనవయస్సు, ఆరోగ్యంరీత్యా రిటైరవ గోరుతున్నానని తెలిపారట.

వారు ముగ్గురూ గత 40 సంవత్సరాలుగా నిజాం రాష్ట్రానికి, ప్రజలకూ చేసిన సేవను ప్రశంసించారట-

బ్రిటిష్ మంత్రివర్గ పునర్నిర్మాణం

ప్రధాని ఈడెన్ సంకల్పిస్తున్నాడట

లండన్, అక్టో 18

ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్ త్వరలో కనమంత్రిమండలిని పునర్నిర్మించగలరని రక్షణమంత్రి సర్ వాల్టర్ మాంక్టన్ స్థానంలో కార్యదర్శి ఆంథోనీ హెడ్ నియమించబడుతాడని తెలుస్తున్నది.

సూయజ్ కాలువ వివాదం సందర్భంలో సైన్యాన్ని తరలించడానికి ఉత్తర్వులిచ్చి కార్మిక ఎం-పిల విమర్శలకు గురియైన హెడ్ యిప్పుడు మంత్రివర్గ సభ్యుడౌతాడు

అతనిని రక్షణమంత్రిగా నియమించడాన్ని కార్మిక సభ్యులు వ్యతిరేకిస్తారని రాజకీయవర్గాలలో భావించబడుతున్నది.

మాంక్టన్ పోర్టుఫోలియోలేని మంత్రిగా ఉంటారని తెలుస్తున్నది.

వెనుకబడిన దేశాలకు ఆర్థిక సహాయం

న్యూయార్క్, అక్టో 18

వెనుకబడిన దేశాలకొరకు 1957 సంవత్సరంలో విశ్వరాజ్య సమితి సాంకేతిక సహాయ కార్యక్రమం క్రింద 29,245,772 డాలర్లను ఇవ్వడానికి 63 ప్రభుత్వాల ప్రతినిధులు అంగీకరించారు-

ఆ 63 ప్రభుత్వాలలో అమెరికా 15,,500,000 డాలర్లను యివ్వడానికి అంగీకరించినది. బ్రిటన్ 2,210,000 డాలర్లు, రష్యా 1,175,000 డాలర్లు యిస్తుంది.

కాలువ వినియోగదార్లసంస్థ నిర్మాణమే బ్రిటన్‌కు ముఖ్యం

ఫ్రెంచి నాయకులతో చర్చలఅనంతరం బ్రిటిష్ విదేశాంగమంత్రి లాయిడ్ ప్రకటన

లండన్, అక్టో 18

బ్రిటిష్ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్ పారిస్‌నుండి నిన్నయిక్కడికివచ్చినప్పుడు విలేఖరులతోమాట్లాడుతూ తాను మొన్న పారిస్‌లో జరిపినచర్చలు ఉభయదేశాలకు చాల ముఖ్యమయినవని అన్నారు.

ఈడెన్ విదేశాంగమంత్రి లాయిడ్‌తోనూ పారిస్‌నుండి వచ్చి ఫ్రెంచి ప్రధాని మోలెట్, విదేశాంగమంత్రి పినోలతో చర్చలుజరిపారు-

ఈచర్చలు ముఖ్యంగా సూయజ్ సమస్య తదితర ముఖ్యప్రాధాన్య సమస్యలకు పరిమితమైఉన్నవి.

లాయిడ్ ఈవిషయమయి మాట్లాడుతూ 18 దేశాల సూయజ్ విషయోగదార్ల సంఘాన్ని నెలకొల్పడానికి బ్రిటన్ ప్రాధాన్యము నిస్తుందన్నారు.

ప్రభుత్వం ఈసంఘం విషయమయి మూడు చర్యల్ని గైకొంటుందా లేక ఈజిప్టుతో చర్చలుజరిపే విషయంలోనా అని ప్రశ్నించగా మూడు సంఘాల్నాణం విషయమయి చర్యలుగైకొనబడునని అయినన్నారు కాలువ వినియోగదార్లంతా ఈసంఘంలోచేరి బిగ్యతను పెంపొందించగలరని అయినన్నారు.

సూయజ్ సమస్యపై ప్రస్తుత అమెరికా వైఖరిగురించి ప్రశ్నించగా గతవారంలో సూయజ్‌పైజరిగినవిశ్వరాజ్యసమితి భద్రతామండలి సమావేశంలో తాను అమెరికా విదేశాంగమంత్రి జాన్‌ఫాస్టర్ డల్లస్‌తో చాలా సహకరించినట్లు అయిన చెప్పారు.

క్రమేణా ప్రీ-యూనివర్సిటీ, ఆనర్సు కోర్సులరద్దుకు నిర్ణయం

దక్షిణదేశంలోని విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ల సమావేశంలో చర్చలు

విశాఖపట్నం, అక్టో 18

దక్షిణదేశంలోని విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్ల సమావేశం నిన్న యిక్కడ కుదిరాను విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డా॥ ఎ. లక్ష్మణస్వామి ముదలియార్ అధ్యక్షతలో జరిగింది.

దక్షిణదేశాలలోని వివిధరాష్ట్రాల కాలూకు పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్లుకూడ ఈ సమావేశంలో పాల్గొన్నారు- ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డా॥ వి.ఎస్. కృష్ణ ఈ సమావేశాన్ని విర్వాటు చేశారు.

హయ్యర్ సెకండరీ పాఠశాలలు, పీ)-యూనివర్సిటీ, డిగ్రీకోర్సు, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు మున్నగు విద్యావిషయక పునర్నిర్మాణంలోని వివిధ అంశాల్ని చర్చించి సమావేశం కొన్ని నిర్ణయాలు చేసింది.

హయ్యర్ సెకండరీ పాఠశాలలలోని విద్యాపరిమితి 12 సంవత్సరాలుండాలని ఈ సమావేశం భావించినది- కేవలం విద్యయేగాక ఆ పాఠశాలలు సకలార్థక పాఠశాలలుగా రూపొందాలని పేర్కొనబడింది- ఈకోర్సులో మానవశాస్త్రాలనుగురించి, శాస్త్రాలను గురించిన అంశాలుకూడ ఉండాలని,విశ్వవిద్యాలయం, సెకండరీ విద్యాబోర్డు ప్రతినిధులు ఈ కోర్సును రూపొందించాలని సమావేశం పేర్కొన్నది.

పీ)-విశ్వవిద్యాలయ కోర్సు పాఠశాల, కళాశాల కోర్సులకు మార్పు దశలో ఉండగలదని ఈ సమావేశం భావించినది- పాఠశాలలు పూర్తిగా అభివృద్ధి చెందినప్పుడు పీ)-విశ్వవిద్యాయి కోర్సులు రద్దుచేయబడుతాయని సమావేశం పేర్కొన్నది.

పీ)-ఓరియంటల్ కోర్సు తరువాత మూడేండ్ల డిగ్రీకోర్సు ఉండాలని సమావేశం నిర్ణయించినది- కళ్ళేజీ ఆనర్సుకోర్సులు రద్దుచేయబడి రెండేళ్ళ పోస్టుగ్యాడ్యుయేట్ డిగ్రీ కోర్సులు ప్రవేశపెట్టబడుతాయని సమావేశం పేర్కొన్నది.

కర్ణాటక విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డి-పి. పాఠాశెట్టి, తిరువాన్కూరు విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ డా॥ ఎ- రామస్వామి ముదలియార్, తిరుపతి విశ్వవిద్యాలయవైస్-ఛాన్సలర్ శ్రీఎస్-గోవిందరాజులు నాయుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా॥ సూరి భగవంతంగారలు మద్రాసు, ఆంధ్ర, హైదరాబాద్, తిరువాన్కూర్, మైసూరు శాస్త్రాల డి-పి-ఐలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆదాయం మదింపులో ఇబ్బందులు

కేంద్ర రెవెన్యూ బోర్డు సభ్యునికి వాణిజ్య ప్రతినిధి వర్గం నివేదన

హైదరాబాద్, అక్టోబర్ 18

కేంద్ర రెవెన్యూ బోర్డు సభ్యుడు వి. వి. వారిలో హైదరాబాద్ రాష్ట్రంలో ఆదాయం మదింపుకు సంబంధించిన సమస్యలు నివేదించుకొనబడినవి. దక్కన్ చేంబర్ ఆఫ్ కామర్స్ మరియు కాండేరేషన్ ఆఫ్ ఇండియన్ చేంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సంయుక్త ప్రతినిధి వర్గం వీరిని కలసినది.

ఈ ప్రతినిధి వర్గం మెయింటెనెన్స్ ఆఫ్ రిసర్చ్ రిజిస్టర్లనుండి తిరిగి చెల్లింపవలసిన మొత్తాల విషయమై జరుగుతున్న ఆలస్యాన్ని తొలగించుటకు కోరినది. డిమాండ్లు మరియు షేకరణ విషయమై ఇట్టి ఆలస్యానికి కారణములు తొలగింపబడినవి. కొద్ది అస్తుల విషయమై చేయబడిన మదింపుల అంగీకరించుట, పెనాల్టీలపేర్పై నిర్ణయాల తీసుకొనుట, అకౌంటర్ కాంట్రాక్టుల విషయమై ఉప కాంట్రాక్టుల ఇచ్చుటను నిర్బంధించుట, రిజిస్టరు చేయబడని వ్యాపార సంస్థలనుండి పన్నుల వసూలు మున్నగు అంశాల చర్చించినది ఈ ప్రతినిధి వర్గం.

ఇంకా ఈ ప్రతినిధి వర్గం ప్రస్తుతంవలె రెవెన్యూ బోర్డుకు కాకపోతే అపీల్ చేసుకొనే అధికారాన్ని న్యాయ మంత్రాంగ అధీనం చేయాలని నూచించినది-

వీరు తెలిపిన అంశాలన్నీ శ్రద్ధతో ఆలకించి సానుభూతి పూర్వకంగా పరిశీలింపగలమని హామీ ఇచ్చారు.

చారిత్రకగృహానికి ప్రమాదం

లక్నో, అక్టో 18

యు-పి- లోని రాజపూర్ లోగల తుల్సీదాస్ ఇల్లు యమునా నది వరదల వలన కూలిపోయే ప్రమాదంలో పడినది.

ఆ ఇంటి ముందుగల 60 అడుగుల ఎత్తుగల గోడ ఇప్పటికే కూలిపోయింది. రు. 22 వేల ఖర్చుతో ఇనుకసంచులతో దానికి బలాన్ని చేకూరుస్తున్నారు.

విచిత్ర వ్యక్తి

ఔరంగాబాద్, అక్టో 18

ఔరంగాబాద్ లీడర్ ఒక జనసంఘ సమావేశంలోనూ, ఆర్. ఎస్. ఎస్. సమావేశంలోనూ ప్రసంగించిన తరువాత ఆదేరోజున కాంగ్రెసులోచేరిపోయాడు- అదేరోజు సాయింత్రం సోషలిస్టు పార్టీ సభ్యత్వ పత్రంపై సంతకం చేశాడు. పశ్చిమ బెరార్ ఎన్నికలలో పోటీచేస్తున్న కమ్యూనిస్టు పార్టీకి రు. 10 విరాళమిచ్చాడు.

ఉస్మానియా విశ్వవిద్యాలయదగ్గర గ్రాడ్యుయేట్ అయినతాపీడర్ సుమారు విలేఖరులవద్ద యిలా అన్నాడు: "నా భార్య పేరుపై కమ్యూనిస్టులకు రు. 1 (చెల్లించాను- కాంగ్రెసుకు, సోషలిస్టు పార్టీకి ఎక్కువ వ్యత్యాసం నాకు కనిపించనందున రెండు సభ్యత్వాన్ని స్వీకరించాను. హిందుత్వం సాంస్కృతిక అభివృద్ధి పట్ల నమ్మకాన్ని కలిగి ఉన్నందున జనసంఘ సమావేశంలో ప్రసంగించాను- క్రమశిక్షణ లేనిదే దేశం బలవత్తరం కాలేదు, గనుక ఆర్. ఎస్. ఎస్. సమావేశంలో ప్రసంగించాను."

జోర్డాన్‌లో సౌదీ రాజు పర్యటన

నవంబరు 5 వ తేదీనుండి

రియాధ్, అక్టో 18

సౌదీ అరేబియా రాజు నవంబర్ 5వతేదీన జోర్డాన్‌లో అధికారికంగా పర్యటించగలరని నేడిక్కడ ప్రకటించబడింది.

సౌదీ అరేబియా, జోర్డాన్ అధినేతల సమావేశానికిముందు జోర్డాన్ విదేశాంగ మంత్రి అని అల్దైలామి త్వరలో రియాధ్ వస్తారు.

పంజాబ్ సరిహద్దుల పరిష్కారం

ఆరుగురు సభ్యులుగల కమిటీ నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

పంజాబ్‌లో రెండు ప్రాంతీయ సంఘాలకు సరిహద్దుల్ని నిర్ణయించడానికై హోం మంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ ఏర్పాటుచేసిన పంజాబ్ నాయకుల మూడు రోజుల సమావేశం ఎట్టి నిర్ణయానికీ రాకుండానే సమాప్తమయింది.

ఈ వివాదాస్పదమైన సమస్య పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నాయకత్వంలో గల ఆరుగురు సభ్యులుగల కమిటీకి నివేదించబడింది. ఆ కమిటీ తన సిఫార్సుల్ని హోం మంత్రాంగానికి పంపిస్తుంది.

వివాదాస్పదమైన ప్రాంతాల విషయమై నాయకులు తమ విభేదాల్ని పరిష్కరించుకోలేక పోయారు గనుక ఈ విషయాన్ని ఒక కమిటీకి నివేదించాలని హోం మంత్రి సూచించారు.

శ్రీ కైరాన్‌గారు ప్రొ॥ షేర్‌సింగ్ కర్తార్ సింగ్, దేవీలాల్ వీరేంద్ర, మౌలీ చంద్ర శర్మలు ఆ కమిటీలో సభ్యులు.

కంగ్రా తదితర వివాదాస్పదమైన ప్రాంతాల విషయంలో అందరూ తమ తమ వాదాలపై పట్టుపట్టారు.

చేనేత పరిశ్రమ అభివృద్ధి

గత రెండు సంవత్సరాలలో ఇవ్వబడిన సహాయం

హైదరాబాద్, అక్టో 18

హైదరాబాద్ రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు గడచిన రెండు సంవత్సరాలలో పద్దీ లేకుండా రు. 37 లక్షల అప్పు ఇవ్వబడినది.

రాష్ట్ర చేనేతబోర్డు గత సమావేశంలో పరిశీలించిన అభివృద్ధి నివేదికలో ఇంకా ఈ దిశవు అంశాలు కూడా కలవు.

రాష్ట్రంలోని చేనేతకార్మికులలో 92 శాతము సహకార ఉద్యమ పరిధిలో కలదు.

చేనేత వస్త్రం మార్కెటింగ్‌కై రు. 11 లక్షల అప్పు ఇవ్వబడినది. అదు ప్రాంతీయ మార్కెటింగ్ కేంద్రాలు జిల్లాలలోను ఒకటి సికింద్రాబాద్‌లోను అవసర స్టాక్‌తో స్థాపించబడినది. ఈ సొసైటికై రు. 5 లక్షలు 1956 57కై మంజూరు చేయబడినది.

1955 - 56 లో రు. 1875(?) మరియు 1956- 57లో రు. 5 లక్షలు మగ్గములు మార్పుకై మంజూరు చేయబడినది-

రిబేటుకూడాను 1955- 56 ఆర్థిక సంవత్సరము రు 16 12 లక్షలు వినియోగించుకొనబడినది.

అక్షరం మగ్గాలకు సహకారంకై కేంద్రప్రభుత్వం రు. 272 వేల మంజూరుచేసినది. ఈడబ్బుతో 185 మగ్గాలకు ఫర్నీచరు సరఫరా చేయబడినది. వర్తమాన సంవత్సరంలోనూడా ఫర్నీచరుకై తగు మొత్తం మంజూరు చేయబడ గలదు.

పశ్చిమ బెంగాల్ వరదబాధితులు

బియ్యం, పిండి సరఫరా

కలకత్తా, అక్టోబరు 18

మూడు నాలుగు రోజుల నుండి 24వేల టన్నుల బియ్యం ఇక్కడికి చేరుతున్నది- పశ్చిమ బెంగాల్‌లో వరదదెబ్బతిన్న ప్రాంతాలలో ప్రజలకు ఈ బియ్యం పంచబడుతుంది-

కలకత్తా రేవుకు 16 వేల టన్నుల పిండినూడా చేరుతున్నది- ఇదికూడా వరద బాధితులకు సరఫరా చేయబడుతుంది-

నేటి వ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నం. 4241
(కల్దూరు రేట్లు)
హైదరాబాద్, 18-10-1956

120 రోజుల పల్లా ఒక్కంటికి	
కొడ్డు బియ్యం	52-0 0 54-0-0
నెంబర్లు	55 0-0 56 0-0
సాంబర్లు	61 0-0 64-0-0
జూకలు	40 0-0 45-0-0
వరంగల్ సాంబ	63 0-0 67-0-0
కందులు పెద్దవి	47-0-0 48 0 0
కందులు చిన్నవి	41-0 0 43-0-0
మినుములు	52-6-0 53-12-0
పెసలు	40 0-0 43 0-0
నెల్లం	43 8-0 48-0-0
తెల్లజొన్నలు	46 0-0 56-0-0
పచ్చజొన్నలు	40-0-0 44-0-0
మిరపకాయలు	150-0-0 235-0-0
కొత్తిమిర్చి	150-0-0 175-0-0
పసుపు	55-0-0 75-0-0
పెసర్లు	48-4-0
ఉల్లిగడ్డ కొత్తది	15-0-0 22-0-0
ఉల్లిగడ్డ పాతది	18-0-0 24-8-0
చింతపండు కొత్తది	41 0-0 50-0-0
తెల్లనువ్వులు	100 0-0 115-0-0
ఇలాతివలుపచి॥ (సం॥ 1.8)	58-0-0
జోధన్ శక్కరి (సం॥ 1 8)	90 0-0
ఆముదాలు	56-0- 56-4-0
పెద్దకంకిపత్తి	60-0-0 61-0-0
చిన్నకంకిపత్తి	55-0-0 56-0-0
శనగపప్పు	52-0-0 53-0-0
పెసరపప్పు	60-0-0 69-0-0
మినుపపప్పు	74-0-0
అంకపిండి	46-0-0
కనియాలు	56-4-0 60 0-0
పులుపలు	25 8-0 25-12-0
12 రోజుల పుణుము	
అల్లం	3-0-0 4-8-0
రాల్లిగడ్డ	8-0-0 9-0 0
పల్లాకూలి	16-2 0
ఆలూగడ్డ	4-6-0
40 రోజుల పుణుము	
నెయ్యి	110-0-0 130-0-0

పెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి
కంద్రయ్య దుకాణం.
సిద్ధంబర్ బజార్
టెలిఫోన్ నం.4890.
హైదరాబాదు, అక్టోబర్ 18

బంగారం	103-8-0
అశోకచక్ర	104-0-0
నవరసు	68-0-0
పెండి 100 తు॥	172 8-0
దిల్లర	1-12-0

వరదబాధితులకై 12 శిబిరాలు

ఫిల్ము ప్రదర్శనలు, యోగశిక్షణ తరగతుల నిర్వహణ

న్యూఢిల్లీ, అక్టో 18

వరదబాధితుల సహాయార్థం ఢిల్లీ రాష్ట్ర భారతసేవక సమాజం నిర్వహించిన 12 శిబిరాలలో విద్యావిషయక ఫిల్ము ప్రదర్శనలు, యోగశిక్షణ తరగతులు ఏర్పాటుచేయబడుతున్నవి.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు-ఎన్- ఢేబర్, కేంద్ర పునరావాస శాఖామంత్రి శ్రీ ఎం-పి భగత్, పునరావాసశాఖ ఉపమంత్రి శ్రీ జె-ఆ- భోన్సలే ఈశిబిరాలను సందర్శించారు.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

శనివారం, అక్టోబరు 20

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-00 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ మి- పార్థసారథి 7-45క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8.30 మహబూబ్ ఖన్, బృందం : ఘజల్ 8 45 ప్రమీలారావు : భజన్ 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 ఫిల్మ్‌గీతాలు (రి) 12.50 మ-వా, 1-00సితార్, సారంగి (రి) 1—10 వాద్యసంగీతం (రి) 1-30 గీతకుంజరి (రి) 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥5.30 జి- శ్రీహరి, బృందం: భజన్ 5-40 స్థానిక ప్రకటనలు 5-45 శాస్త్రీయ సంగీత పాఠము 6.00 కన్నడమున కార్యక్రమము 6-30 గ్రామసీమ కుటీర పరిశ్రమలు : పింగాణీపరిశ్రమ ప్రసంగము భజన్: జి- శ్రీహరి, బృందం వార్తలు, అభిప్రాయాలు బజారుధరలు వాతావరణము 7-00 తె-వా, 7 15 గ్రామసీమ స్వావసాయదారులుండి లేఖరకన్: జి- శ్రీహరి, బృందం 7-30 ప్రసంగము (ఉర్దూ)7-45మహబూబ్ ఖన్, బృందం:ఘజల్ 8 00 ద్వితీయ ప్రణాళికలో ఉద్యోగాలు 8-15 వాద్య గోష్ఠి 8 30 రేడియో వార్తాసమీక్ష 8-40 అరియక్కుడి రామానుజఅయ్యంగార్ (రి) 9 00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) శ్రీ మతి సుచిత్ర గీతము అమ్జాద్ అలీఖాన్ 11-00 ప్రసారసమాప్తి.

గదులలో నిమ్నపళ్ల పంట

ఓకాసదీతీరానగల పాన్‌లోవో నగరం (గోర్కీ ప్రాంతం) అతి ప్రాచీనమైన రష్యన్ లోహపారిశ్రామిక కేంద్రాలలో ఒకటి.

ఈనగరం మేలురకం కత్తులకూ, ఫోర్కులకూ, కత్తెరలకు, రేజర్ బ్లేడ్లకూ మాత్రమే కాకుండా నిమ్నపళ్లకుకూడా ప్రసిద్ధికెక్కింది.

నిత్యం పచ్చగావుండే నిమ్నచెట్లకు చేదిమిశ్రమనరమని పాఠకులకు తెలిసినసంగతే. సోవియట్ దేశంలో పరుశీతోష్ణ ప్రాంతాలలోమాత్రమే అంటే కార్జియాలోనూ, క్రాస్నొదార్ ప్రాంతంలోని నల్లసముద్ర తీరంలోనూ నిమ్నతోటలు పంటలనిస్తున్నాయి. ఇటీవల సోవియట్ మత్స్యఆసియా రిపబ్లిక్కులలో యీ పంట పండించడం ప్రారంభమైంది. సోవియట్ దేశంలా శాలపరక ప్రాంతాలలో శీతోష్ణస్థితి నిమ్నలోటలకు ప్రతికూలమయినది.

అయితే శీతకాలంలో వాతావరణం చీరోకు దిగువ 40 డిగ్రీల సెంటిగ్రేడ్‌వుండే పాన్‌లోవోనగరంలో నిమ్నపళ్ళు ఎలావండుతాయి? పాన్‌లోవో నివాసులు వాటిని తోటలలో కాకుండా ఇండ్లో గదుల్లోనే పండిస్తారు. గదుల్లోపండేపళ్ళు దక్షిణ ప్రాంతాలలో పండేపళ్లకంటె తక్కువరకం నేమీకావు.

పాన్‌లోవో నగరానికి నిమ్నపంట ఎలావచ్చింది?

పూర్వంరోజులలో పాన్‌లోవో చేతివృత్తులవారు తమ స్వవ్యవహారానికి చాలామారుగల ప్రాంతాలకువెళ్ళి తమనరుకులు అమ్ముకునేవారు. సుమారు 150 సంవత్సరాలక్రితం కొంతమంది పాన్‌లోవో చేతివృత్తుల వారు దక్షిణప్రాంతాలకు వెళ్ళారు. వారక్కడ సువాసనగల పళ్ళను చూశారు; అక్కడివారు ఇవి "కాలరోగాలకు మందు"గా పనికివస్తాయని చెప్పారు.

ఈవిధంగా ఓకాసదీతీరానగల రష్యన్‌నగరానికి నిమ్నపళ్ళుచేరుచ్చాయి. దూలలో పూలచెట్లు పెంచుకునేవారు నిమ్నగింజలను పూలమొక్కలగోతిలో నాటారు. ఈ గింజలనుండి మొక్కలులేవి, చెట్లుగా పెరిగి, కాలసంవత్సరాల తరువాత పళ్ళుకాశాయి. ఈపళ్ళలోని గింజలను భద్రపరచి, మళ్లీ గోతిలలో నేశారు- ఈ విధంగా అనేకసంవత్సరాలుగా గదులలో నిమ్నపంటలు ఒకదానితరవాతొకటి పండించబడ్డాయి.

అయితే ఒక అద్భుతం జరిగింది మొక్కలు కొత్త పంట్టిగుండలకు, శీతకాలములో గదులలో చాలీ చాలని వెలుతురుకు కూడా, అలవాటు పడిపోయాయి. తరువాతగదులలో చెట్ల పెంచే ఉత్సాహపరులు అరిచిన ఎండిక ఫలితంగా పాన్‌లోవోలో ఒక కొత్తరకం నిమ్నపళ్ళు బయలుదేరాయి. యిప్పుడు దేశపు మధ్య ఉత్తర ప్రాంతాలలో గదులలో నిమ్నపళ్లు పండించడానికి యీరకం అత్యుత్తమమయినదిగా పరిగణింపబడుతూంది.

సోవియట్ దేశములో గదులలోని నిమ్నపళ్ళు పండించడం కూడా వ్యాప్తిలోకి వచ్చింది. అనేక మంది సోవియట్ కార్మికులు, ఉద్యోగులు సమష్టి రైతులు ఇళ్ళలో పసుపుపచ్చటి పళ్ళతో పున్నచెట్లు కనిపిస్తాయి. దేశములో అధిక భాగం మంచుతో, కప్పబడివుండే శీతకాలములో నుజ్జాగా పెరిగిన నిమ్నచెట్లు గదులకు చక్కటి అలంకారం.

పాన్‌లోవో నిమ్నచెట్టు పొట్టిగా వుంటుంది. దీనికి పళ్ళు పసుపుగా వుండుతాయి. దాని పువ్వులు శేత ఎరుపురంగుగా వుండి, కాల సువాసన వేస్తాయి. దేశములోని తోటలు వసంతంలో మూత్రి మే పూవులు పూస్తే గదుల్లోవుండే నిమ్నచెట్లు ఏడాది పొడవునా పువ్వులతో కనిపిస్తాయి. పాన్‌లోవో నిమ్నపళ్ళు పండించే వారుకొందరు శీతకాలములో మొక్కలు వేగంగా పెరగడానికి వేగంగా పువ్వులు పుయ్యడానికి గోతిలలోని మన్నును కొంచెం వేడి చేస్తూ వుంటారు.

అంతే పాన్‌లోవో నిమ్నచెట్లను ఏడాదిపొడవునా గదుల్లోనే పూచారు. పేనవిరోజులలో యీ చెట్టు బయట ఎక్కడో చోట- అంటే తోటలోనో, డాబామీదనో, కిటికీ గట్టుమీదనో పెడతారు. దీనివల్ల వంట కూడా వండుతుంది.

సాధారణంగా గదుల్లో పెంచే పాన్‌లోవో నిమ్నచెట్లు శీతకాలం అంటే నాటుతారు, కాని పళ్ళు వేగం వండడానికై కొంతమంది ఒక తెలివైన పద్ధతి అనుసరిస్తారు, వారు ఇందుకు ఒక ఏడాది వయసున్న కాగా బలిసిన 20-30 సెంటీమీటర్ల కొమ్మను తీసుకొని, దాని మొదలు క్రింద నుండ్రంగా ఒక రింగులాగ చెక్కమను తోసివేస్తారు. ఆచోట తడిగుడ్డపెట్టి, దారంతో కడతారు. ఇరవైముప్పయి రోజుల తర్వాత కోసినకొమ్మకు వేళ్ళువస్తాయి.

ఈ చెట్లుపెంచే ఉత్సాహపరులు ఎనుపులు, ముఖ్యంగా నీళ్ళలో కరిగిపోయే నత్రజని ఎరువు కూడా వేస్తారు.

మనిషి కాగా శ్రద్ధ తీసుకున్నందుకు చెట్లు అతనికి ఎక్కువ చెట్లు ఎక్కువగా పరిశీతల మిస్తాయి- ఉత్తర ప్రాంతాలలో నివసించేవారికి "దక్షిణ ప్రాంతపు" పళ్ళు వండుతాయి.

బి. వెంకట్

మజ్దూర్ సంఘం ప్రారంభించిన నమ్మె

కార్మికులకు నష్టదాయకంగా పరిణమించగలదని విమర్శ

హైద్రాబాద్, అక్టో 18

అఖిల హైద్రాబాద్ తోటపని వారల యూనియన్ కార్యకర్త శ్రీ నరసింగరావు ఒక పత్రికా ప్రకటనలో రాష్ట్రమజ్దూర్ సంఘం ప్రారంభించిన నమ్మెఆత్మకుం స్వార్థప్రయోజనాలకు వ్యక్తిగత గౌరవంకొరకు ఈసంఘ నాయకులు ప్రారంభించినట్లుగా కన్పడుతున్నదని పేర్కొన్నారు.

"సంఘం ఏ డిమాండ్లకై నమ్మెను ప్రారంభించినదో అవేమీ క్రొత్తవి కావు. పాలికి పనానమొత్తము బి జి. లో పేకనాలు ఇచ్చాలన్నకోర్కెను నమ్మెకు బదులు ఇతర చట్టబద్ధమైన పద్ధతులు అనగా సంప్రతింపులు, శాంతి మార్గాల ద్వారా సాధించవచ్చును. వానివలన కార్మికులకు ఈనమ్మెవల్ల కలుగనున్నట్టి ఇబ్బందులు కలిగేవి కావు. నమ్మెలో చేరనివారిని కొట్టడం, బలవంతంగా పనిని మానిపించడం వలన ఈఉద్యమం విజయవంతం కాగలదని ఆశింపలేము. ఈ రంగంలోకి వచ్చిన అమాయకులను కార్మికులు యిందువలన నష్టపడడం తథ్యం. కార్మికులు ప్రస్తుతపరిస్థితిని పునః పరిశీలించుకొని ప్రజాస్వామ్య పద్ధతులపై తమ డిమాండ్ల సాధనకై పూనుకొనవలెను" అని వీరు కోరుతున్నారు.

శ్రీ నరసింగరావు ఇంకా యీ పత్రికటనలో అధికారులు కార్మికుల న్యాయమయిన వాంఛితాల అంగీకరించి సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పాలని అభ్యర్థించారు.

కొత్త రాష్ట్రాలలో అభివృద్ధి బ్లాకులు

నిర్వహణ విషయమై రాష్ట్రాలకు సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 18

రాష్ట్రాల పునర్విభజన చట్టం కింద నవంబర్ 1 నుండి నరిపబడ్డాలలో వస్తున్న మార్పులవల్ల రాష్ట్రాలు వారగల బ్లాకుల కాలాతీత అభివృద్ధి పనులను కొనసాగించడానికి తగు ఏర్పాట్లను పరిశీలించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాల అభివృద్ధి కమీషనర్లను కమ్యూనిటీ అభివృద్ధి సంస్థానం కోరింది.

రాష్ట్రాల పునర్విభజనవలన మార్పులకు గురయ్యే కమ్యూనిటీ అభివృద్ధి మరియు జాతీయ విస్తరణ సర్వీసు బ్లాకుల్ని కొనసాగించే విషయమై పూర్తి బాధ్యత ఆయా ప్రభుత్వాలపై ఉంటుందని పేర్కొనబడింది- ఒకేబ్లాకుకిందగల భాగం రెండు రాష్ట్రాలకు మార్చబడితే దానిని ఉభయ ప్రభుత్వాలూ కలసి నిర్వహించవలసి ఉంటుంది.

ప్రఖ్యాత దోపిడి దొంగల అరెస్టు

అహ్మదాబాద్, అక్టో 18

ప్రఖ్యాతదోపిడిదొంగ సోనియా సహచరులు నల్లుడు బాసస్తా కాలూరాలోని భోరడం గ్రామంలో అరెస్టు చేయబడినారు.

ఈదోపిడి దొంగలు అనేక దారిదోపిడీలు, స్త్రీల అపహరణలు దిలూటీలు చేసినట్లు ఆరోపి చబడిం.

వన్యజాతి రక్షణ కేంద్రాల అభివృద్ధి

ద్వితీయప్రణాళికలో ఒక కోటి 35 లక్షలు కేటాయింపు

వన్యజీవజాతి పరిరక్షణకు భారతదేశంలో మూడు రకాలుగా చర్యలు తీసుకోబడుతున్నాయి.

రిజర్వు అడవులలో కాలాబాటిని వన్యజాతి రక్షణ కేంద్రాలుగా ప్రకటించి, వాటిలో వేట పూర్తిగా నిషేధించారు. కొన్ని అడవులలో జంతువేటకు నిర్బంధాలు పెట్టారు.

వన్య జంతు సంతతులను రక్షించడానికి, ఇందుకు ప్రజలలో ప్రచారం చేయడానికి, తీసుకోదగు చర్యలను గురించి సిఫార్సు చేసే నిమిత్తం వన్యజీవ సంరక్షణ సంస్థలు నెలకొల్పబడ్డాయి. వీటికి ప్రభుత్వసహకారం లభిస్తోంది.

చిత్రవిచిత్ర, జంతు, విహంగ సంతతులను వృద్ధిచేసి, కాపాడడానికితగు చర్యలుతీసుకోబడుతున్నాయి.

ఈ విషయమై తగు చలహా విద్యాశాఖ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలను సమన్వయ పరచడానికాను భారత ప్రభుత్వం భారత వన్యజీవ సంరక్షణ సంస్థను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ కేంద్ర, ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యం క్రింద పని చేస్తుంది.

నేడు దేశంలోని 10 రాష్ట్రాలలో 72 వన్యజీవ రక్షణ కేంద్రాలున్నాయి. వీటి విస్తీర్ణం మూడు వేల చదరపు మైళ్ళు ఈ కేంద్రాలలో వన్య జంతువులకూ, పక్షులకూ శాసనరీత్యా రక్షణ కల్పించబడుతోంది. వీటికి తోడు, ఉత్తర ప్రదేశ్‌లో 120 చదరపుమైళ్ళ విస్తీర్ణం గల ఒకే మనల్ పార్కు కూడా వుంది. 12 రాష్ట్రాలలో మొత్తం 20 జంతు ప్రదర్శనశాలలు ఉన్నాయి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో వన్యజాతిరక్షణ కేంద్రాలు సేమవలో పార్కులు సంఖ్య ఇంకా పెంచుకుంటి. ఇందుకు ప్రణాళికలో ఒక కోటి 35 లక్షల రూపాయలు కేటాయించారు

బహుశాస్త్రసాధక నదీలోయ ప్రాజెక్టు ప్రాంతాలలో జలాశయాల చుట్టుపక్కల యీ రక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర సంస్థ సిఫార్సు చేసింది. కృష్ణ రాజసాగర్, తుంగభద్ర జలాశయాల వద్ద ఒక వన్య జంతురక్షణ కేంద్రాన్ని కలిగివుండే విషయాన్ని ఆంధ్ర, హైద్రాబాదు, మైసూరు ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయి. జాతీయపార్కుల ఏర్పాటుకు సంబంధించిన ఒక సమగ్ర బిల్లు పార్లమెంటు రాష్ట్రప్రభుత్వాల ఆమోదార్థం భారత ప్రభుత్వం రూపొందిస్తోంది.

అడవి జంతువులకూ, పక్షులకూ రక్షణ కల్పించడానికీ, వేట నిబంధనలను క్రమబద్ధం చేయడానికీ గా సూచాలా రాష్ట్రాలు శాసనాలు చేశాయి. ఈ శాసనాల ప్రకారం, వన్య జాతి రక్షణ కేంద్రాలలో సంవత్సరంలో కొంతకాలం వేట నిషేధించబడింది. సంవత్సరంలో కొంతకాలం మాత్రమే కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో వేటగాండ్రు ఆ కేంద్రాలలో వేటాడడానికి అనుమతించబడుతుంది.

భారత దేశపు సింహాల అవాసస్థానాన్ని మార్చాలని, ఇటీవలకేంద్ర సంస్థ నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం గిర్ అడవులకు చెందిన పుంగరాజు సింహాన్ని, రెండు,మూడు ఆడ సింహాలను ఉత్తర ప్రదేశ్‌లోని కర్నియా అడవికి బదిలీ చేస్తారు. ఈ లోగా, గిర్ అడవులలో సింహాలవేటను నిషేధిస్తారు.

వన్య జంతువులకూ, పక్షులకు సంవత్సరం పొడుగునా పుష్కలంగా నీరు లభించడానికి వీలుగా గిర్ అడవి వంటి అనావృష్టి ప్రాంతాలలో చెరువులు త్రవ్వుతారు.

వన్యజీవ జాలం నశించిపోకుండానూ, వాటి సంతతులు పరంపరగా వృద్ధి చెందడానికీ, శాసనరీత్యాగానీ, తదితర విధాలుగానూ తీసుకోదగు చర్యలను గురించి వన్యజాతిసంరక్షణ సంఘం ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తగు సలహాలిస్తూ ఉంటుంది. ఈ విషయమై ప్రజలలో ప్రచారం చేసే బాధ్యత కూడా యీ సంఘానిదే.

వన్యజాతి రక్షణ కేంద్రాలనూ, జాతీయ పార్కులనూ, జంతు ప్రదర్శన శాలలనూ ఇంకా ఎక్కువగా పెంచడానికి యీ సంఘం కృషి చేస్తుంది. వన్యజాతి సంరక్షణ రాష్ట్ర సంఘాలు కూడా యీ కార్యక్రమాలు నిర్వర్తిస్తాయి. రక్షణ కేంద్రాలలో పట్టరహితంగా జంతువులనూ, పక్షులనూ వేటగాండ్రు వేటాడకుండా రాష్ట్రాలు సమాలనుతీర్చిదిద్దేయుంచే కార్యక్రమాలు కూడా వీటివే.

ఈవిషయమై ప్రజలలో ప్రచారం సాగించడానికీ, ప్రజాభిప్రాయాన్ని ఇదుకు సమకూర్చడానికీ గాను, ప్రతివిడాదీ అక్టోబరు మొదటి వారంలో వన్యజాతి సంరక్షణోత్సవాలు జరుగుతాయి. కేంద్ర, రాష్ట్ర సంఘాలు యీ ఉత్సవాలకు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటుచేస్తాయి. ప్రకృతి ప్రసాదించిన విహంగ, జంతు కోటిని సంరక్షించడం మానవుల వర్తమాన యీవారోత్సవాలలో ప్రచారం విరివిగా సాగుతుంది.

4 వ సంయుక్త వారము

ఏ. వి. యమ్. వారి

"చోరీ - చోరీ"

తా॥ నర్గిస్, రాజ్‌కపూర్ భగవాన్, గోప్, ప్రాణ్ జానీవాకర్, రాజ్‌మెహర

ప్రభాత్
హైద్రాబాద్.
అజంతా
సికింద్రాబాద్:
నేడు 3 ఆటలు:
3-30, 6-30, 9 30 గం॥
కర్ణాటక ఫిల్మ్స్ రిలీజ్.
Trupix

హైద్రాబాద్ ప్రభుత్వం
డెవలప్మెంటు బ్లాకుల కార్యదర్శి కార్యాలయం
పూర్వాంధ్ర, హైద్రాబాదు-దక్కన్.

గ్రామసేవికల ఎన్నిక

గ్రామసేవికల- విశేష శిక్షణ వర్కర్లు- ఎన్నికను గూర్చి 1956 అక్టోబరు 7 వ గోలకొండ పత్రికలో తెలుపబడిన పత్రికన సందర్భంలో, అభ్యర్థినులు హైద్రాబాదు-దక్కన్, పూర్వాంధ్ర లోని కమ్యూనిటీ బ్లాకుల డైరెక్టరు కార్యాలయానికి దరఖాస్తులు పంపవలసిన అఖరు తేదీ 1956 అక్టోబరు 25 వరకు పొడిగించబడిందని ఇందుమూలముగా తెలియజేయబడుతున్నది. ఇంటర్వ్యూ 1956 అక్టోబరు 18 వ తేదీకి బదులుగా అక్టోబరు 21 న ఉదయం 10 న్నర గంటలకు జరుగుతుంది.

సం. యస్. కె. గురుస్వామి, ఐ. ఎ. యస్.
డైరెక్టర్, జాయింట్ సెక్రటరీ, కమ్యూనిటీ బ్లాకులు.

నేటిరాత్రి 2వ మహత్తర వారము నేటిరాత్రి

ప్రతిభా వారి

"రేచుక్క"

(తెలుగు)

తారాగణం: అంజలి, ఎన్. టి. రామారావు.
దర్శకుడు: పి. పుల్లయ్య. నిర్మాత: బి. కృష్ణమూర్తి.

రాజేశ్వర్ టాకీస్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 2.30, 6-0, 9-30 గం॥
(Trpix) భ్రమియా రిలీజ్.

8 వ మహత్తర వారము

మరువరాని పాటలు, సొంపైన నృత్యములతో నిండిన అద్భుత ఆకర్షణీయ వినోదకర చిత్రము

మోహన్ సేగల్ 'స్వాధీన్ లడ్కీ' వారి

వైజయంతిమాల, కిషోర్ కుమార్, జలీన్, ప్రభుదయాళ్

దర్శకత్వం:- మోహన్ సేగల్. సంగీతం:- శంకర్ జైకిన్.

లిబర్టీ
హైద్రాబాద్.

రాయల్
హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix) శ్రీ నిరీకాన్ పిక్చర్స్ విడుదల.

5 వ వారము.

రాజ్‌కపూర్ వారి "జాగ్‌తే రహో"

నటీనటులు:-రాజ్‌కపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, పహారిసన్యాల్, నెమో, మోతిలాల్, స్మృతిబిశ్వాస్.

దిల్‌షాద్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

నేటి నుండి: మోహన్ బొరంగాబాద్, రాజరాజేశ్వరి వరంగల్.
(Cima. మేజస్టిక్ కాల్లా. నవయుగ రిలీజ్.

4 వ మహత్తర సంయుక్త వారము.

అద్భుత ఘట్టములు, వినోదములతో నిండిన సాంఘిక చిత్రము.

ఆనందా వారి

'మేలు కొలుపు'

(తెలుగు)

తారాగణం: జమున, జి. వరలక్ష్మి, శ్రీరాం, సి. యస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, నరసింహారావు.
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు.

సాగర్ ★ ప్యారమౌంట్
హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-30, మరియు 9-30 గం॥

Trupix భ్రమియా రిలీజ్.

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్.,

(స్థాపితం:- 1919)
హెడ్డాఫీసు: అపోలోవీధి, పోర్టు, బొంబాయి-1.
హైద్రాబాద్ బ్రాంచి:
సిద్ధంబర్‌బజార్, హైద్రాబాద్.

నేటి

విజయవాడ రామగోపాల్‌వీధి,యందు
మా బ్రాంచిని తెరుచుచున్నామని
తెలియజేయుటకు సంతసించుచున్నాము.

యఫ్. కె. యఫ్. నారిమన్,
జనరల్ మేనేజరు.

దీపావళి ఆకర్షణలు

హైక్లాస్ ఉలెన్ సూటింగులు (గాబర్డిన్ పోస్టెడ్, పనామా వర్సు మొ॥) షాక్‌స్కిన్స్ రాయన్ ఓ సూట్ బుక్‌పర్టింగులు.
నూతనమైన పెద్ద స్టాకు నుండి
మీ అభిరుచికి తగినవి ఎన్నుకొనుడు

ఆర్. వెంటోజి

క్లాత్ మర్చంట్
(A.A.) పత్తర్‌గట్టి, ఫోన్: 4769. హైద్రాబాద్-(ద)

MASTHANA DURBAR BATHI
AWARDED GOLD MEDALS FAMOUS ALL OVER INDIA.
మస్తానా దర్బార్ బత్తి

మీ యిల్లు అంతా కాశ్మీరపు సువాసన కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
మీ మనస్సు ఆనందం కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
మైసూర్ ఏ. అగర్ బత్తి వర్క్సు సికింద్రాబాద్.

సెంట్రల్ రైల్వే నోటీసు

1956 నం॥ సెప్టెంబర్ 2 వ తేదీన జడ్చర్ల- మహబూబ్‌నగర్ స్టేషనుల మధ్య నె. 555 రు డౌన్ సికింద్రాబాద్- దోణా చలం స్యాసింజర్‌కు జరిగిన రైలు ప్రమాదం.

నష్టపరిహారములు

క్లెయిమ్స్ కమీషనర్ సెంట్రల్ రైల్వే వారు 11-10-1956 తేది నుండి పనిచేయుట ప్రారంభించినారు, వీరికోర్టు ఆఫీసు హైద్రాబాద్-(ద) కాదినూడ రైల్వేస్టేషన్ దగ్గర రైల్వేకాలనీలో బ్లాక్ నెం॥ రు యందు నియమింపబడినది. పైన చెప్పబడిన రైలులో ప్రయాణీకులు, ప్రయాణము చేస్తూ గాయములు తగిలిన గాని, అస్తినష్టపడిన గాని లేక మరణించిన గాని నష్టపరిహారముల దరఖాస్తులు పైవారికి స్వయముగా గాని లేక రిజిష్టరు పోస్టు ద్వారా గాని పైన చెప్పబడిన అడ్రసునకు ప్రమాదము జరిగిన మూడు నెలల లోపల దరఖాస్తులు అందచేయవలెను. అయితే క్లెయిమ్స్ కమీషనర్ సరియైన కారణాముమీద ఏదరఖాస్తునైనను ప్రమాదము జరిగిన ఒక సంవత్సరము లోపల తనకు అందచేసిన అంగీకరించవచ్చును.

2. దరఖాస్తు పెట్టవలసినవిధము:

(ఏ) గాయపడిన ప్రయాణీకుని వల్ల లేక ఏ విధమైన నష్టము పొందినవారినల్లను.

లేక

(బి) ఇట్టి వ్యక్తిచే ఈ విషయములో అధికార మివ్వబడిన ఏ ఏజెంటువల్లనైనను.

లేక

(సి) ఇట్టివ్యక్తి మైనరు అయిన యెడల, అతని గార్డియన్ వల్లనైనను.

మరియు

(డి) వర్తమానము వల్ల మరణము సంభవించిన యెడల, మరణించిన వారి పోషణలోను దు వారివల్లనైనను.

మరియు ఈ కింది వివరములు కలిగియుండవలెను.

(1) ఏ వ్యక్తికొఱకు నష్టపరిహారము కోరుచు డినదో అట్టి వ్యక్తి పేరు మరియు ప్రమాదము జరిగిన రైలులో ప్రయాణీకుడేనా.

(2) అట్టివ్యక్తి పొందిన గాయముల వివరములు (మరణించిన వారి విషయములో, మరణించిన తేది.)

(3) గాయపడిన లేక చనిపోయిన వ్యక్తి యొక్క వయస్సు.

(4) గాయపడిన లేక చనిపోయిన వ్యక్తి యొక్క నెల ఆదాయము.

(5) రైలు ప్రమాద ఫలితముగా ఏ అంగము పైనను లేక పోయిన వస్తువులైనను నశించిన లేక క్షీణించిన యెడల అట్టి వాని వివరములు.

(6) నష్టపరిహార మొత్తము.

లింగుజోస్

పాయింటు మొటు - పోషను

తామర, ఎగ్జిమా, గజ్జి, మొదలైన తదితర చర్మ వ్యాధులకు గత 20 యేండ్ల నుండి ప్రఖ్యాతి గాంచిన అమోఘమైన చికిత్స.

తయారు చేసినది:

జోన్ కెమికల్ కంపెనీ

బొంబాయి-4.

హైద్రాబాద్ రాష్ట్రంలో విద్యాప్రగతి

గత ఏడు సంవత్సరాల సమీక్ష

హైదరాబాదు, అక్టో 18

గడచిన ఏడు సంవత్సరాలలో ప్రాథమిక విద్యనుండి కళాశాల విద్యవరకు తీవ్రగతిన అభివృద్ధి చెందినది. ఈ కాలంలో విద్యా సంస్థలు చాలా విస్తరింపబడినవి.

1948లో 6483 ప్రాథమిక పాఠశాలలు 153 మాధ్యమిక పాఠశాలలు 120 హైస్కూళ్ళు 11 అర్ట్సు మరియు సైన్సు కళాశాలలు 5 వృత్తి విద్యా కళాశాలలు ఉండెను. ప్రాథమిక పాఠశాలల్లో 327461 మాధ్యమిక పాఠశాలలలో 52512 హైస్కూళ్ళలో 69724 అర్ట్సు మరియు సైన్సుకళాశాలలో 6293 వృత్తి కళాశాలలందు 1511 మంది విద్యార్థులు ఉండిరి-

1955లో 19074 ప్రాథమిక పాఠశాలలు 855577 విద్యార్థులతో 265 మాధ్యమిక పాఠశాలలు 107489 విద్యార్థులతోను 164 హైస్కూళ్ళు 11370విద్యార్థులతోను 8 వృత్తి కళాశాలలు, 2822 విద్యార్థులతోను నిండిఉండెను.

మొత్తం 11376871 మంది విద్యార్థులలో 126604 విద్యార్థినులు, ఇందు ఎక్కువభాగం ప్రాథమిక పాఠశాలలందు కలదు-

1955లో ప్రాథమిక పాఠశాలలందు 29541 మాధ్యమిక పాఠశాలలందు 4763 వయోజన పాఠశాలలందు 675 శిల్పకళావృత్తి పాఠశాలలందు 263 ఉపాధ్యాయులు కలరు.

ప్రభుత్వం విద్యావ్యాప్తికై ఒక సంవత్సరానికి మరొక సంవత్సరం ఎక్కువడబ్బును ఖర్చు చేస్తున్నది. ఉదాహరణకు ఇప్పుడు ఏటా విద్యపై రాష్ట్రప్రభుత్వం రు. 7.29 కోట్లు ఖర్చుచేస్తున్నది.

కేంద్ర ఖగోళశాస్త్ర నలహా సంఘం

సభ్యుల పేర్ల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టో 18

ఖగోళ పరిశోధనలను గురించి, వేదశాలలను గురించి భారత ప్రభుత్వానికి సలహాలివ్వడానికిగాను ఖగోళ శాస్త్ర స్థాయీ సలహా సంఘం పునర్నిర్మించబడింది. ఖగోళవిజ్ఞానవిచారణా సంఘం సిఫార్సుల మేరకు మొదటిలో ఇలాంటి సంఘం ఒకటి 1949 లో ఏర్పాటు చేయబడింది. ఆతరువాత 1953 లో ఆసంఘం పునర్నిర్మింపబడింది.

తిరిగి ఇప్పుడు నిర్మింపబడిన యీ సలహాసంఘంలోకి రాబోవు వారున్నారు

1- ఖగోళ పరిశోధనాలయాల డైరెక్టర్ జనరల్, 2- కొడైకెనాల్ వేదశాల డైరెక్టర్, 3- నైనీతాల్ వేదశాల డైరెక్టర్ (హైద్రాబాద్), 4- డా॥ కె-ఎస్- కృష్ణన్ జాతీయ భౌతిక విజ్ఞాన పరిశోధనాలయ డైరెక్టర్ న్యూఢిల్లీ, 5- డా॥ డి-యస్- కొఠారీ రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి, 6- లెఫ్టినెంట్ కమాండర్ ఎం- గ్రిశార్ భారత నౌకాదళ ప్రతినిధి, 7- శ్రీ బి-ఎన్.రావు పౌర విమానయానశాఖప్రతినిధి, 8- ప్రొ॥ ఎ-సి- బెనర్జీ అలహాబాద్ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి, 9- డా॥ ఎ- ఎల్- నారాయణ్ పూనా కళాశాల ప్రిన్సిపాల్ విజయనగరం, 10- ఆచార్య ఎం- ఎల్- చంద్రాత్రేయ పూనా, 11- డా॥ గోరఖ్ ప్రసాద్ అలహాబాద్ విశ్వ విద్యాలయంలో రీడర్, 12- శ్రీ ఎన్-కె- లాహిరీ భారత వాతావరణ శాఖ ఉద్యోగి.

నేడే మెహతాబ్ ప్రమాణ స్వీకారం

ఒరిస్సా ముఖ్యమంత్రిగా

కటక్, అక్టోబరు 18

ఒరిస్సా ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేయనున్న డా॥ హరేకృష్ణమెహతాబ్ రైలులో నడికట్టకు రాగానే ఘనస్వాగత మివ్వబడినది.

డా॥ మెహతాబ్ మంత్రివర్గం రేపు ఉదయం 11 గంటలకు రాజభవనంలో ప్రమాణస్వీకారం చేస్తుంది.

కేంద్ర మంత్రిగా మురార్జీ దేశాయ్

నెహ్రూ ఆహ్వానాన్ని ఆమోదించారట

న్యూఢిల్లీ, అక్టో 18

కేంద్ర మంత్రివర్గంలో చేరవలసిందనే ప్రధాననెహ్రూ ఆహ్వానాన్ని శ్రీమురార్జీదేశాయ్ ఆమోదించినట్లు తెలుస్తున్నది-

నవంబర్ 10వతేదీతో కలకత్తాలో జరిగే ఎ- ఐ-సి- సి - సమావేశాలు ముగిసిన తరువాత నవంబర్ 14 వ తేదీన పార్లమెంటు సమావేశం ప్రారంభ మయ్యేముందు ఆయన కేంద్రమంత్రిగా పదవీ స్వీకారం చేస్తారని తెలుస్తున్నది-

శ్రీదేశాయ్ వాణిజ్య, పరిశ్రమలు, భారీపరిశ్రమల మంత్రిగా పదవీస్వీకారం చేస్తారట-

కేన్సర్ ఆస్పత్రి రాఫిల్ డ్రా

అక్టోబర్ 28వ ఫతేమైదాన్‌లో

హైద్రాబాద్, అక్టో 18

కేడియం ఇన్‌స్టిట్యూట్ మరియు కేన్సర్ ఆస్పత్రి సహాయార్థమై ప్రారంభింపబడిన రాఫిల్ డ్రా ఈ నెల 28వతేదీన సాయంత్రం 3-45నిమిషాలకు ఫతేమైదాన్‌లో జరుగుతుంది-

భారత సాంఘిక సేవా సంస్థ హైద్రాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఈరాఫిల్ ఏర్పాటు చేయబడినది-

రు. 60వేల విలువగల 23 నగదు బహుమతులు కలవు- మొదటి బహుమతి రు-25వేలు రెండవ బహుమతి రు-15వేలు, మూడవబహుమతి రు-10 వేలు- ఇవికాక 20 బహుమతులు ఒక్కొక్కటి రు- 500 ఉంటాయి-

గంగానది వరదలు

కాన్పూర్, అక్టో 18

గంగానది నీటి మట్టం నిన్న యింకుమించు ఒకేస్థాయిలో ఉంది. వర్మత్ ప్రాంతంలోని కొందరు ప్రజలు సురక్షితప్రాంతాలకు తరలిపోయారు.

పటాన్‌కర్‌కు స్వాగతం

మిరాజ్, అక్టోబరు 18

కేంద్రప్రభుత్వ న్యాయ శాఖా మంత్రి శ్రీ హెచ్. వి- పటాస్కర్ నేటిఉదయం పూనానుండి యిక్కడికి వచ్చినప్పుడు ఘనమయిన స్వాగతం యివ్వబడింది.

ఏజంటు మరణం

మరో విదుగురికి గాయాలు

హాంకాంగ్, అక్టోబర్ 18

కోలింగ్‌టాంగ్ సైనిక విమానం ఒకరు హత్యచేయ బడినారని, మరో ఐదుగురిని వైనా సైనికులు స్వాధీన పర్చుకొన్నారని నవ వైనా వార్తా సంస్థ తెలిపింది.

కోలింగ్‌టాంగ్ విమానాలు తప్పించుకొనే ప్రయత్నంలో కాల్పులు సాగించగా ముగ్గురు గాయపడినారు.

ఇండో- అమెరికన్ మిత్రత్వ సంఘం

హైదరాబాదు, అక్టో 18

ఇండో- అమెరికన్ మిత్రత్వ సంఘం అక్టోబర్21వతేదీ సాయంత్రం ఆరుగంటలకు యునైటెడ్ స్టేట్సు లైబ్రరీలో ఫిలిం మరియు అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పరచినది.

పాఠశాలా భవన ప్రారంభోత్సవం

నంగారెడ్డి, అక్టోబరు 18

బైరామ్‌రెడ్డి, ఎం. ఎల్. ఏ నవాబుపేట గ్రామంలో ఈనెల 15వ తేదీన రు. 6 .వేల ఖర్చుతో నిర్మించబడిన ప్రాథమిక పాఠశాలా భవనమునకు ప్రారంభోత్సవం చేశారు. ఈ పాఠశాల భవన నిర్మాణ వ్యయం కొంత ప్రభుత్వంనేక కొంత ప్రజల చేత భరింపబడినది.

హైద్రాబాద్ రాష్ట్ర ఖైదీలు

తెలంగాణాతదితరప్రాంతాలకు పంపకం

హైదరాబాద్, అక్టో 18

హైద్రాబాద్ రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించు మందుటతో ఇక్కడ శిక్ష అనుభవిస్తున్న 4000 ఖైదీలు. విచారణలోఉన్న నిందితులు ముగ్గురు డిపెన్యూలు ఈ ప్రాంతీయ ప్రాతిపదికపై పంచబడుతున్నారు.

1956 నవంబర్ 1 తర్వాత తెలంగాణ జైళ్లలో 1300 నేరస్తులు 620 విచారణలోఉన్నవారు ఒకడిపెన్యూ ఉండబడగలదు. దాదాపు ఒకవెయ్యి మంది మహారాష్ట్ర ఖైదీలు ఇందు 600మంది నేరస్తులు 400 విచారణలో ఉన్నవారు బొంబాయి రాష్ట్రానికి పంపబడుతున్నారు. మైసూర్ పంపబడే ఖైదీలుగూడా చేయబడుతుందికలరు. వీరిలో ఆరు వందలమంది నేరస్తులు 400 విచారణలో ఉన్నవారు ఇద్దరు డిపెన్యూలు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణదృష్ట్యా ఖైదీల శిక్షాకాలము తగ్గింపులేక ఖైదీల విడుదలలాంటివి ఏవైనా జరుగగలవా అని విచారించగా ఇప్పటివరకుఖాళీ అట్టి జాడలు ఏమీ కాన్పించలేదు. హైద్రాబాద్ ప్రభుత్వ దృష్టికి ముందుముందుఇట్టిప్రతిపాదన ఏమయినా రాగలదేమో? చూడవలెను.

తిరిగి ముకరాంజా ఇంగ్లండ్ ప్రయాణం

హైద్రాబాద్, అక్టో 18

నిజాం ప్రైవేటుఎస్టేట్‌కు వారసుడైన ప్రిన్స్ ముకర్రంజా పచ్చేబారం తిరిగి ఇంగ్లండ్‌కు బయలుదేరి వెళ్ళి పోతున్నారు. ఇటీవలే సాంఘిక సంస్థను మిలటరీ కళాశాలనుండి పట్టభద్రుడైన ముకరాంజా సంవత్సరం పాటు ఒక రిజిమెంట్‌తో ఉంటారు. వచ్చేఏడు హైద్రాబాద్‌కుతిరిగివచ్చి యిక యిక్కడే ఆయన స్థిరపడిపోతారు.

యువరాజా తల్లి కూడ ఆయన వెంట వెడుతున్నది. ఆమె యువరాజా భవిష్యత్తు, వివాహం విషయం నిన్న నిజాంతో చర్చించినది. యువరాజా హైద్రాబాద్‌కుచెందినఒక భారతీయ బాలికనే వివాహం చేసుకోవచ్చునట.

(యు. పి. ఐ)

సింధ్రీఎరువుల ఫ్యాక్టరీ

రాజస్థాన్ గనులనుంచి ముడిపదార్థం

న్యూఢిల్లీ, అక్టోబరు 18

సింధ్రీ రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలో అమోనియా ఎరువు తయారు చేయడానికి అత్యవసమైన జిప్సమ్ యావత్తూ రాజస్థాన్‌లోని గనుల నుంచి సప్లయ్ చేయబడుతున్నదని ఉత్పత్తిమంత్రిత్వశాఖ పార్లమెంటు ప్రకటన చేసింది.

ప్రస్తుతం పశ్చిమ పాకిస్థాన్‌లో వున్న రూర్‌ఖేం గనులలోని జిప్సమ్‌ను ఉపయోగించుకోవచ్చునని ఉద్దేశంతో ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి పథకాలు తయారు చేయబడ్డాయి. దేశ విభజన ఫలితంగా రూర్‌ఖేల్ గనులు పాకిస్థాన్‌లోకి పోయినందున, రాజస్థాన్ గనులను అందుకు ఉపయోగించుకుంటున్నారు.

జోద్‌పూర్ మండలంలోని కాపాన్ గనులనుంచి ఐదు లక్షల టన్నులజిప్సమ్ యిప్పటికిలభించింది.

పెకింగ్‌కు పాకిస్థాన్ ప్రధాని రాక

పెకింగ్, అక్టోబర్ 18

పాకిస్థాన్ ప్రధాని సుహ్రవర్దీ మరియు అతనిపార్టీ నేటిమధ్యాహ్నం ఇక్కడికి వచ్చినది.

విమానాశ్రయంలో సుహ్రవర్దీ బృందానికి ఏడుమంది మంది ప్రజలు స్వాగతమిచ్చారు. విమానంనుండి దిగగానే వైనా ప్రధాని చౌఎన్‌లై మరియు ఇతర ప్రభుత్వ నాయకులు అధికారులు మున్నగువారు వీరిని ఆహ్వానించారు. వైనా ప్రధాని ఆహ్వానంపై సుహ్రవర్దీ వైనాను దర్శించడానికివచ్చారు-

శ్రీ కాళిదాస జయంతి

కవిపండితుల ప్రసంగాలు

గుంటూరు, అక్టో 18

సంస్కృత విశ్వవిద్యాపీఠపు (గుంటూరుశాఖ)వారు 13,14 తేదీలలో హిందూకాలేజి భవనంలో శ్రీ కాళిదాస జయంత్యుత్సవాలు అతి వైభవంగా జరిపారు.

మొదటిరోజున సభకు "కవిలపతి" శ్రీ యస్.టి.జి. వరదాచార్యులు గారు అధ్యక్షతవహించి తమఉపన్యాసంలో ఇలా అన్నారు. "సంస్కృత వాఙ్మయంలో శ్రీ కాళిదాసు ప్రథమగణ్యుడు. కొద్దిమాటలలో పెద్దభావాన్ని చెప్పగలిగినవాడు. వర్ణన విషయంలో కూడ ఆతడు అవలంబించిన పద్ధతిని ఎవరును అవలంబించలేరు. ప్రతిభావ్యుత్పత్తులు సంపూర్ణంగాగల మహాకవి శేఖరుడు ఈతనిరచన సర్వసాహిత్యాలకు ఆదర్శమయింది.

తరవాత "కవిసామ్రాట్" శ్రీ విశ్వనాథసత్యనారాయణగారు కాళిదాస ప్రతిభా సంబంధమునుగూర్చి నుడివ్రుంగా ఉపన్యసించారు- రాత్రి గం 7 లకు ఏకా దండయ్యదుంతులు గారిహాలులో స్థానికపండితులు అభిజ్ఞాన శాకుంతలనాటకం ప్రదర్శించారు ఇందులో శ్రీదేవి శ్రీమన్నారాయణాచార్యులు (దుష్యంతుడు) శ్రీ రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి (శకుంతల) శ్రీ కూచిభట్ల చంద్రశేఖర శర్మ (ప్రియంవద). శ్రీ జంగా నారాయణమూర్తి (అనసూయ) శ్రీ వేమూరి శేషవరావు (గౌతమి) శ్రీ బొగ్గవరం రామకృష్ణారావు (కణ్వుడు) శ్రీ ఇనుకపల్లి సుబ్రహ్మణ్యశర్మ (శార్ఙ్గరవుడు) శ్రీ మునుగంటి కృష్ణాచార్యులు (శారద్వతుడు,విదూషకుడు), శ్రీ రాజనాల రామనుబ్బయ్యశాస్త్రి (వైఖానసుడు, పురోహితుడు) గారలు పాల్గొన్నారు. శ్రీఅంబటిపూడి నరసింహ శర్మగారు ప్రతి అంకంలోని కథనుసంగ్రహంగా సామాజికులకు తెలియచేశారు. శ్రీగంటూరు లక్ష్మీనరసింహశాస్త్రిగారి శిష్యురాలు చి॥ రామవరపు భవాణి బాలనాట్యం చేసింది. శ్రీ మండూరి సత్యనారాయణగారి మనుమరాలు చి॥లలిత కుమారి వీణాగానం చేసింది.

నాటకంలో పాల్గొన్నపండితులకు శ్రీజొన్నలగడ్డ వెంకట సుబ్బారావు గారు (యుట్లూరుకరణం)రజతపాత్రలు బహూకరించారు. కార్యదర్శి శ్రీనేతి సుబ్బారావుగారు వందన సమర్పణంచేశారు.

రెండవనాటి సభకు మధ్వశ్రీకాళీకృష్ణాచార్యులుగారు అధ్యక్షతవహించారు.

ఉపన్యాసములు శ్రీబూటా వల్లభుల పురుషోత్తమంగారు ఉపన్యసిస్తూ ఇట్లా అన్నారు.

నేడు కాళిదాస జయంతి చేయడం అంటే వాఙ్మయపరాశ్రయ ఎనరచేసి సమన్వరించటం అన్నమాట కాళిదాసు వాల్మీకివ్యాసుల తరువాతి వాడుగలెక్కింపబడ్డాడు అంటే మూడవస్థానం సంపాదించాడన్న మాట. కాళిదాసున్నకవితారామణీయకం ఎంతో తెలుసుకోటానికి భారతానికివల్లినాథుడు ఎంతైనాసాయం చేశాడు. ఆయన లేకపోతే కాళిదాసీయ ప్రతిభ దేశానికి గోచరయయ్యేదేకాదేమో(?)

కాళిదాసుని గ్రంథాలు చూస్తుంటే విపుల శాస్త్రపాండిత్యం స్పష్టమౌతుంది. అయిన ప్రవేశించిన శాస్త్రం అంటూ లేదు. ఈ శాస్త్రీయ విషయ విమర్శ చక్కగా చేసి లోకానికి మహోపకారం చేసినవాడు మల్లినాథుడు. అందుకని కాళిదాసుతో పాటు ఆయన్ని కూడా గౌరవించి యిట్లాగే ఉత్సవం చేయవలసిఉంది.

తరువాత జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు తమ ప్రసంగంలో "కాళిదాసు ప్రక్కన ఏకవిఅయినా రాణించటం కష్టమే అని కొంతమంది అనే మాట నిజమేఅనవచ్చు. కాళిదాసు తన శాకుంతలంలో అంగుళీయక వృత్తాంత కల్పన గ్రీకుచరిత్రనుండి స్వీకరించి యుంటాడని అనే వాళ్ళకు ఏమీ తెలియదు. అట్లాగే జాతక కథలలో ఒక కథ దానికి ఆధారంఅనే విషయంకూడా సత్యం కాదు- ఈ తన కావ్యాలలోగల నాయికల కల్పన అద్వితీయం. శాకుంతలంలో దీర్ఘాపాంగం అనే లేడి శకుంతలనే అంటిపెట్టుకొని తిరగడ ముగోగల భావం సహృదయ వేద్యం

దుష్యంతుడు మోసంచేసి శకుంతలను నమ్మించడం దానికి ఇష్టం లేక శకుంతలకు ప్రమాదం ఎక్కువవస్తుందో అని భయపడి దాని ఆటాటయయ్యేదేకాదేమో(?)

కాళిదాసుని గ్రంథాలు చూస్తుంటే విపుల శాస్త్రపాండిత్యం స్పష్టమౌతుంది. అయిన ప్రవేశించని